# ప్రజాశక్తి

సోమవారం 18 సెప్టెంబర్ 2023 8 పేజీలు




ఎన్‌టిఆర్



కృష్ణా

# కొల్లగొట్టు... అడిగితే ఒట్టు..!

## గన్నవరంలో ఇష్టారాజ్యంగా క్వారీ తవ్వకాలు



**ప్రజాశక్తి-గన్నవరం**

మైనింగ్ క్వారీలు కొల్లగొడితే కోట్లు గడించొచ్చు... ప్రకృతి సంపదను దోచేసినా ఎవ్వరూ అడగరు... పెద్దోళ్ల సహకారముంటే అధికారులు కూడా అటువైపు చూడరు... అవకాశం ఉన్నంత వరకు దోచుకోవచ్చు... కొద్ది రోజులుగా గన్నవరం ప్రాంతంలో వినిపిస్తున్న మాట. మండలంలోని గొల్లనపల్లి, కొండపావులూరు, పురుషోత్తపట్నం, గోపవరపుగూడెం గ్రామాల్లో వందల ఎకరాల్లో క్వారీలున్నాయి. కొన్నేళ్లుగా గుత్తేదారులు క్వారీలు కొల్లగొట్టారు. ఐదు హెక్టార్ల అనుమతులు తీసుకోవడం పది హెక్టార్లు తవ్వేసుకోవడం జరుగుతోంది. మైనింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి ఇష్టానుసారంగా క్వారీ సంపదను కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి. కొండల పక్కనే ప్రభుత్వ పట్టా భూములు తక్కువ రేటుకు కొనుగోలు చేసి తవ్వేశారు. పెద్ద గోతులు పెట్టడంతో పశువులు వాటిలో పడి (మిగతా 6లో)

# కలవరపెడుతున్న కుష్టు వ్యాధి

- ఎన్టీఆర్ జిల్లాలో పది వేలకు పైగా అనుమానిత కేసులు
- 102 మందికి వ్యాధి నిర్ధారణ
- అంగవైకల్యం దశలో ముగ్గురు బాధితులు
- 54 మందిలో తీవ్ర లక్షణాలు
- మహమ్మారి బారిన 12 మంది చిన్నారులు

**ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లాలో కుష్టు వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తోంది. చిన్న పిల్లలతో సహ యువత, మధ్య వయస్కులు దీని బారిన పడుతున్నారు. వైద్య రంగం ఎంతో అభివృద్ధి సాధించినా కుష్టు రోగం కేసులు పెరుగుతుండటం ఆందోళనకరంగా మారింది. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 102 మందికి ఈ మహమ్మారి ఉన్నట్లు తేల్చారు. విజయవాడ అర్బన్‌లో 20 మంది బాధితులుగా తేలారు.

### ప్రత్యేక సర్వే

ఇటీవల ఎన్టీఆర్ జిల్లా వైద్య విభాగం ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై ప్రత్యేక సర్వే చేపట్టారు. జూన్ 26వ తేదీ నుంచి జూలై నెలాఖరు వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆశాలు, ఏఎన్ఎంలు కలిసి వాలంటీర్ల సహాయంతో క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. అందులో భాగంగా స్క్రీన్ టెస్టులు నిర్వహించాలని నిర్ణయించారు. దాదాపు 16,45,408 మందికి వైద్య పరీక్షలు చేపట్టారు. వీరిలో సుమారు 10,300 మందిని అనుమానిత కేసులుగా గుర్తించారు. పరీక్షల అనంతరం 102 మందికి రోగం సోకినట్లు నిర్ధారించారు. అయితే సోకిన కొంత మంది రోగుల్లో అంగవైకల్య దశ కూడా ప్రారంభమైంది. బాధితుల్లో ఒకరికి 25 ఏళ్లు కాగా మరో ఇద్దరికి 45 సంవత్సరాలు. కుష్టు బ్యాక్టీరియా వల్ల వ్యాపిస్తుంది. మైక్రోబాక్టీరియం లెప్రే దీని కారకం. ఇది సోకిన 102 మందిలో 54 మంది రోగులు మల్టీబాసిల్లరీ దశలో ఉన్నారు. వీరిలో వ్యాధి లక్షణాలు తీవ్రస్థాయిలో ఉన్నట్లు (మిగతా 6లో)

**ఎన్‌టిఆర్ జిల్లాలో కేసులు**

| మండలం | కేసుల సంఖ్య |
|---|---|
| తిరువూరు | 11 |
| ఇబ్రహీంపట్నం | 17 |
| జి.కొండూరు | 8 |
| వత్సవాయి | 6 |
| విస్సన్నపేట | 4 |
| విజయవాడ అర్బన్ | 20 |
| రెడ్డిగూడెం | 5 |
| పెనుగంచిప్రోలు | 5 |
| నందిగామ | 6 |
| కంచికచర్ల | 3 |
| మైలవరం | 3 |

# చెత్త రహిత విజయవాడను నిర్మిద్దాం

**మేయర్ భాగ్యలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి చంద్రుడు**



వార్త 6లో

చీపుర్లు పట్టి శుభ్రం చేస్తున్న మేయర్, ఎమ్‌డి, కమిషనర్,



ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి శేషసాయి

# బందరులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ప్రారంభం

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

సహనంలో మహాత్మా గాంధీ, జ్ఞానంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, ధైర్యంలో అల్లూరి సీతారామరాజు, సాహసంలో టంగుటూరి ప్రకాశం పంతుల్ని ఆదర్శంగా తీసుకున్నపుడు సంపూర్ణ న్యాయవాదిగా ఎదగవచ్చని హైకోర్టు న్యాయమూర్తి, కృష్ణాజిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ సారికలతో కలిసి కృష్ణాజిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించిన ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఆయన నూతన భవనంలోని కోర్టు హాలుతో పాటు బాధితుల నిరీక్షణ హాలు, న్యాయమూర్తి ఛాంబరు, ఆఫీస్ రూమ్‌లను ప్రారంభించి పరిశీలించారు. అనంతరం మచిలీపట్నం బార్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయవ్యవస్థకు ఎంతో మంది గొప్ప న్యాయమూర్తులు, న్యాయవాదులను అందించిన ఘనత కష్ణాజిల్లా బార్ అసోసియేషన్‌కు ఉందన్నారు. దీనిలో తాను కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. కృపాసాగర్ మాట్లాడుతూ తన సొంత బార్ అసోసియేషన్ మచిలీపట్నంనకు మరలా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మచిలీపట్నానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కొత్త కోర్టులు, భవనాలు ఏర్పాటు కావడానికి బార్ అసోసియేషన్ కృషి (మిగతా 6లో)

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు సాధనే లక్ష్యం

- పారిశుధ్యం మెరుగుదలకు బహుముఖ కార్యక్రమాలు
- విఎంసి సిఎంఒహెచ్ డాక్టర్ పి.రత్నావళి

**ప్రజాశక్తి-విజయవాడ**

స్వచ్ఛ సర్వేక్షన్-23లో మెరుగైన ర్యాంకు సాధనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళి అన్నారు. ఇందుకోసం విజయవాడలో పారిశుధ్యం మెరుగుదలకు బహుముఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాటికి సంబంధించిన వివరాలను ఆమె 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.






**ప్రశ్న:** విజయవాడ నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

పారిశుధ్యం మెరుగుదలలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్-23 విఎంసి మెరుగైన ర్యాంక్ సాధనే లక్ష్యంగా నగర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రత్యేకంగా టీమ్స్‌ను ఏర్పాటు చేసి, నగరం సుందరంగా ఉండటానికి రోడ్లు, డ్రైన్లు, వీధులు, స్వీపింగ్, క్లీనింగ్ విజుబుల్ రీతిలో కార్యక్రమాలు ముమ్మరమయ్యాయి.

**ప్రశ్న:** నగరంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రధాన కెనాల్స్‌లో ఎంత మేరకు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించారు?

కృష్ణా, గోదావరి శుద్ధి, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలో గుండా ప్రవహిస్తున్న బందర్ కాలువ, ఏలూరు కాలువ, రైవస్ కాలువల్లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్‌ను తొలగించడం జరిగింది. అనేక వ్యయప్రయాసాలకోర్చి నాలుగు వేల మంది పారిశుధ్య కార్మికులు రోజుల తరబడి పని చేసి పేరుకుపోయిన ఐదు వేల టన్నుల ప్లాస్టిక్‌ను తొలగించడం జరిగింది.

**ప్రశ్న:** కెనాల్స్ బండ్స్ శుభ్రత కోసం తీసుకుంటున్న చర్యలు?

కాలువలు క్లీనింగ్ తరువాత కెనాల్స్ బండ్స్ కూడా పరిశుభ్రంగా, ఆహ్లాదకర వాతావరణం ఉండటానికి వీలుగా, ప్రజలు కూడా కొద్దిసేపు సేద తీర్చుకోవడానికి అనువైన రీతిలో ఈ బండ్స్‌ను బాగు చేయడం జరుగుతుంది. గ్రీనరీ అభివృద్ధిలో భాగంగా కెనాల్స్ బండ్స్‌పై కూడా మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుంది.

**ప్రశ్న:** కెనాల్స్‌లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వేయకుండా తీసుకున్న చర్యలు?

నగరంలో గుండా ప్రవహిస్తున్న ప్రధాన కాలువలపై ఉన్న బ్రిడ్జీలపై నుంచి అవగాహనా రాహిత్యంతో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పడేస్తుండటంతో నీరు మొత్తం కలుషితం కావడంతో పాటు దిగువన ఉన్న ప్రజలు తాగడానికి వీలు లేకుండా ఉండటం, అలాగే కాలువల్లో ప్లాస్టిక్, ఇతర వ్యార్థాలు పేరుకుపోయి, మురిగికూపాలుగా తయారయ్యి ఇళ్ల మధ్యలోనే దోమలు పెరిగిపోతున్నాయి. కెనాల్స్ పక్కన ఉంటున్న నివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో నగర మేయర్, కమిషనర్ ఆదేశాల మేరకు కెనాల్స్ బ్రిడ్జీలపై పది అడుగల ఎత్తున మెస్‌లు పలు చోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాక కవర్లు పడేయవద్దని, శానిటేషన్‌కు సహకరించాలని మైక్ ప్రచారం చేయడం, సిసి కెమెరాలు ఏర్పాటు, అక్కడక్కడా కార్మికులను కూడా కాపలాగా ఉంచడం జరిగింది.

**ప్రశ్న:** అర్బన్ ఫారెస్ట్‌గా తీసుకుంటున్న చర్యలు?

నగరంలోని కూడళ్లు, ఐలాండ్స్ తదితర ప్రాంతాల్లో గ్రీనరీని అభివృద్ధి (మిగతా 6లో)

## ఉత్సవాలకు 11 రోజులే అనుమతి

**ప్రజాశక్తి - విజయవాడ :** 11 రోజుల వరకే వినాయక ఉత్సవాలు పందిళ్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని సౌత్ ఎసిపి డాక్టర్ బి రవికిరణ్ తెలిపారు. ఈ మేరకు వారు స్థానిక కృష్ణలంక పోలీస్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక ఉత్సవాలకు 11 రోజులు దాటితే అనుమతి ఇవ్వబడదని, నిమజ్జనానికి కూడా అనుమతించరని అన్నారు. ఉత్సవాల ఊరేగింపు రాత్రి 11 గంటలకు మాత్రమే అనుమతించబడుతుందన్నారు. హైవే ఎక్కిన తర్వాత ఎలాంటి ర్యాలీలకు ఉత్సవాలకు అనుమతి లేదన్నారు. ఐలవ్ అమరావతి ఐకాన్ వరకే ఉత్సవ నిర్వాహకులకు అనుమతి కలదు. అక్కడ నుండి మునిసిపాలిటీ వారి సహాయంతో పోలీసు వారు నిమజ్జనం ప్రదేశం వరకు విగ్రహాన్ని తీసుకెళ్తారని, లోపలికి ఎవరికి ప్రవేశం లేదన్నారు. మైకు ఉదయం 6 గం.ల నుండి రాత్రి 10 గం.ల వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. మైక్/స్పీకర్ యొక్క ధ్వనితరంగాలు శబ్ధకాలుష్యం క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనలు 2000 ప్రకారం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పైన తెలిపిన నిబంధనలను అతిక్రమిస్తే పర్మిషన్ రద్దు చేయబడును. చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని అన్నారు.

## వైసిపి పాలనలో ప్రతి గడపకు లబ్ధి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరు తుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 12వ సచివాలయం 26వ వార్డ్ తోట బజార్‌లో శనివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను మరియు వారి తన యులు నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్‌బాబు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు.

## అల్లర్లకు పాల్పడితే చర్యలు

**ప్రజాశక్తి - కంచికచర్ల :** వినాయక చవితి వేడుకలు నిర్వహించే వారు పందిళ్ళ వద్ద ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు జరక్కుండా చూడాలని నందిగామ ఎసిపి కె.జనార్దన్ నాయుడు సూచించారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకుని, ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి కళ్యాణం మండపంలో సమీక్ష నిర్వహించారు. నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏసిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు కమిటీగా ఏర్పడి, ఆయా శాఖల నుంచి అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాలు సందర్భంగా ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు తలెత్తకుండా కమిటీ నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎలాంటి అల్లర్లకు జరిగితే సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు సుబ్రహ్మణ్యం, హైమావతి పాల్గొన్నారు.

## స్థల వివాదం

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** పశ్చిమ ఇబ్రహీంపట్నంలో సామాజిక స్థలం విషయంలో ఇరు వర్గాల మధ్య ఆదివారం వివాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పశ్చిమ ఇబ్రహీంపట్నంలో బావికి సంబంధించిన సామాజిక స్థలంలో ప్రతి సంవత్సరం కష్ణాష్టమి వేడుకలు, వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుంటారు. అయితే ఈ స్థలంలో శాశ్వత ప్రాతిపదికన షెడ్డులను నిర్మాణం చేస్తున్నారని, దీనిని మరో వర్గం వ్యతిరేకించడంతో వివాదం చోటుచేసుకుంది. దీంతో భారీగా రెండు వర్గాలు గుమిగూడటంతో సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి రెండు వర్గాలతో చర్చలు జరిపారు. ఇరువర్గాలు మధ్య సఖ్యత కుదిర్చారు.

## దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను కేంద్ర కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్, కొత్త మరియు పునరుత్పాదక శక్తి శాఖ సహాయ మంత్రి భగవంత్ కుంభ ఆదివారం ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్బముళ్ల భ్రమరాంబ వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ కూడా విచ్చేసి అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి వీరికి శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

# అంగన్వాడీ సెంటర్ల భవిష్యత్తు అగమ్యగోచరం

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** సొంత భవనాలు లేని అంగన్వాడి సెంటర్లను ప్రాథమిక పాఠశాలలో కలిపి కొనసాగిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీలోని పిల్లలను ప్రాథమిక పాఠశాలల పరిధిలోకి తీసుకొని అంగన్వాడి సెంటర్‌లో నుంచి తొలగించనున్నారు. కో లొకేటెడ్ అంగన్వాడి సెంటర్‌గా పిలవబడుతున్న అంగన్వాడీ సెంటర్లలో ఉన్న పిల్లలను ఆ ప్రాథమిక పాఠశాలకు అటాచ్ చేయవలసిందిగా అంగన్వాడీ టీచర్లపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా మైలవరం ప్రాజెక్టు ఏలపోలు సెక్టార్ పరిధిలోని రాజీవ్ నగర్, కొత్త గేటు, వెంకటేశ్వర థియేటర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియాలో ఉన్న కోల్ లొకేటెడ్ అంగన్వాడి సెంటర్ల పిల్లల వివరాలను కో లొకేటెడ్‌గా ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఆన్లైన్ ఎన్రోల్ చేయవలసిందిగా ఆదేశాలు వచ్చినట్లుగా చెబుతున్నారు. ఈ పరిస్థితి సొంత భవనం లేక అంగన్వాడీ సెంటర్లను ప్రాథమిక పాఠశాల గదులలో నడపడం వలన వచ్చిందని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అద్దె భవనాల్లో అంగన్వాడీ సెంటర్లను నడిపే పరిస్థితి లేదని వాపోతున్నారు.

### సొంత భవనాలు కల్పించాలి

**ఎం మహేష్, సిఐటియు మండల కార్యదర్శి:**
నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో ఉన్న మూడు నాలుగు ఐదు తరగతులను జిల్లా పరిషత్తు పాఠశాలలో కలపడంతో కొన్ని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేని పరిస్థితి ఉంది. గతంలో సొంతభవనాలలేని అంగన్వాడీ సెంటర్లను మండల ప్రాథమిక పాఠశాలలో ఒక గదిని కేటాయించి నడుపుకునే అవకాశం ఇచ్చారు. కానీ ప్రస్తుతం విద్యా విధానంలో వచ్చిన మార్పులు కారణంగా ప్రాథమిక పాఠశాలలో పిల్లల కరువు అవడంతో అంగన్వాడీ సెంటర్లోని పిల్లలను ఎల్కేజీ యూకేజీ ఒకటో తరగతిలో చేర్చడం కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇలాంటి విధానం వల్ల అంగన్వాడి టీచర్ల భవితవ్యం అగమ్యగోచరంగా మారుతుందని అంగన్వాడీ టీచర్లు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని అంగన్వాడి టీచర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విలీనం కు సంబంధించిన ప్రణాళికలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శి ఎం మహేష్ డిమాండ్ చేశారు.

# చంద్రబాబు విడుదల కోరుతూ టిడిపి దీక్షలు



వన్‌టౌన్ 40వ డివిజన్లలో చేపట్టిన టిడిపి దీక్షలలో నెట్టెం రఘురాం, బేగ్ తదితరులు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** 3 రోజులు నుండి రిలే నిరాహారదీక్ష చేపట్టిన టిడిపి నాయకులకు జనసేన నాయకులు మద్దతు తెలిపారు. **తిరువూరు :** చింతలపాడు ఆంజనేయస్వా మిగుడి నుండి మేడూరు ఆంజనేయస్వామి గుడి వరకు పాదయాత్ర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహిచారు. గంపలగూడెం గ్రామంలోకి అడుగుపెట్టిన పాదయాత్రకు టిడిపి మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, నాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** 8 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో ఆదివారం కాపు నాయకులు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వేదులపురి సైదా, కేళి నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో అఖిలభారత కాపు సమైక్య ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, సామినేని వెంకటేశ్వరరావు, శ్రీరామ్ చిన్నబాబు దీక్షను ప్రారంభించారు. **వన్‌టౌన్ :** రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు గతంలో జగన్‌ను జైల్లో పెడితే అవినీతిలో వాటాదారులే అతన్ని కలిశారన్నారు. నేడు చంద్రబాబు అక్రమ అరెస్టుపై జాతీయ నాయకులు కూడా స్పందించారని చెప్పారు. జగన్ అరెస్టుకు చంద్రబాబు అరెస్టుకు పోలికలేదన్నారు. జగన్ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నాడని, చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి కూడా ములాఖాత్ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ తోడు అయ్యాడని జగన్ భయపడుతున్నాడన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి ఓటమి ఖాయమని, వైసిపిని క్లోజ్ చేయడం పక్కా అని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, కామా దేవరాజ్, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, గుర్రంకొండ, నాగోతి రామారావు,బెవర జోగేశ్వరరావు పాల్గొన్నారు.

**భవానీపురం :** సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం తెలిపారు. ఆదివానం పశ్చిమ నియోజకవర్గం 40వ డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్ష శిభిరంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టం రఘురామ్ పాల్గొని మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా ఐదవ రోజు పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు ఎం.ఎస్ బేగ్ సారథ్యంలో టీమ్ టీడీపీ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. **విజయవాడ అర్బన్ :** జగన్‌మోహన్‌రెడ్డి కేవలం కక్షతొనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేశారని, ఈఅరెస్టు సక్రమం కాదంటూ దేశంలోని అనేక మంది పెద్దలు చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని శాసన సభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. ఆదివారం ఉదయం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో 12వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు నేతృత్వంలో 12వ డివిజన్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అశోక్‌నగర్‌లోని ఆర్ఎస్ టవర్స్ వద్ద జరుగుతున్న నిరసన దీక్ష మూడవ రోజు జరిగింది. **రెడ్డిగూడెం :** నాగులూరు అనంతరం విజయబాబు చంద్రబాబు కు మద్దతుగా కాగడాల ప్రదర్శన చేశారు.

## అన్నదానానికి విరాళం

**పెనుగంచిప్రోలు :** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి ఆదివారం విజయవాడ బ్యాంక్ కాలానికి చెందిన జివిఎస్ ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ జి.బాలాజీ రూ.50 వేలు, హైదరాబాద్ కూకట్పల్లికు చెందిన సాయి సూర్య, లాస్య దంపతులు రూ.10వేలు, వరంగల్ పట్టణానికి చెందిన శ్యామల కళ్యాణ్ 12,116/ రూపాయల విరాళం లను ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు కు అందజేశారు. అనంతరం అధికారులు దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి అందజేత

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** మండలంలోని గుండబోయిన పాలేనికి చెందిన తుమ్మలపల్లి సూరమ్మ ఇటీవల కాలంలో మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్నారు. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎం ఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన 65 వేల రూపాయల చెక్కును శనివా రం రాత్రి లబ్ధిదారునికి రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు.

## దేశభక్తికి ప్రతిజ్ఞ దోహదం

**ప్రజాశక్తి - తిరువూరు :** విద్యార్థుల్లో దేశభక్తి, సోదరభావం పెంచడానికి పైడి మర్రి వెంకట సుబ్బారావు రాసిన భారతదేశం నా మా తభూమి ప్రతిజ్ఞ దోహదపడుతుందని తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు టి.ఉమామహేశ్వరరావు తెలిపారు. తిరువూరులోని గీతమ్స్ విద్యాలయంలో. ఆదివారం జరిగిన ప్రతిజ్ఞ ఆవిర్భావ దినోత్సవ కార్య క్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పైడిమర్రి 1962 సెప్టెంబర్17న ప్రతిజ్ఞ రాశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.బి. చారి, ఆంగ్ల భాష ఉపా ధ్యాయ సంఘ కన్వీనర్ ఎం.రాంప్రదీప్ పాల్గొన్నారు.

## అభియోగాలు రుజువైతే చర్యలు

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** మండలంలోని తిరుమలగిరి గ్రామములో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌పై వచ్చిన అభియోగాలు రుజువైతే శాఖ పరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి సి జయప్రకాష్ బాబు తెలిపారు.

# మట్టి విగ్రహాలు పంపిణీ

**ప్రజాశక్తి - మైలవరం :** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకష్ణ ప్రసాద్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం, మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమలను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఎస్‌విఎన్ నివతరావు, మల్టిపుల్ ఫూట్ మార్కెటింగ్ చైర్ పర్సన్ ముల్పూరి ఉపేంద్ర, ఫూట్ ఏరియా లీడర్ డాక్టర్ సిహెచ్. బాలగోపాల్ రెడ్డి, మదర్‌థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుదా, లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ చలవాది గుప్తా హరీష్ కుమార్, ట్రెజరర్ దినేష్ బాబు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** క్రాంతి హైస్కూల్ విద్యార్థులు మట్టి గణపతే మహా గణపతి అనే నినాదంతో 500 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేయబడిన ప్రతిమలను వాడటం వలన వాతావరణ కాలుష్యంతో పాటు వాటి నిమజ్జన సమయంలో వాటి నుండి వెలువడే అనేక రకాల రసాయనాలు నీటిలో కలిసి మనకు అనేక రకాల ఆరోగ్య సమస్యలను కలిగి చేస్తాయి. వాటి గురించి అవగాహన కలిగించేలా క్రాంతి హై స్కూల్ విద్యార్థులు 15 సంవత్సరాలుగా ప్రతి వినాయక చవితికి మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. **వన్‌టౌన్ :** కాలుష్య రహితంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలని శబరిమల అయ్యప్ప సేవ సమాజం, శ్రీ గణేష్ ఉత్సవ సమితి విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో మూడు వేల మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. **గంపలగూడెం :** గణపతి నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని గంపలగూడెంలో 800 గణనాథుని మట్టి విగ్రహాలను



గంపలగూడెంలో మట్టి విగ్రహాల పంపిణీ

అందజేశారు.స్థానిక గాంధీ సెంటర్లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అందజేసినారు. మట్టి విగ్రహాలను మాత్రమే వాడి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం కోరింది. అందులో భాగమే ఈ మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ గా ఆర్యవైశ్యలు తెలిపారు.

**నందిగామ :** నందిగామ గాంధీ సెంటర్ లో పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 5 రకాల విత్తనాలతో కలిపి తయారు చేసిన 2700 మట్టి వినాయక విగ్రహాలను నందిగామ ఎసిపి కె.జనార్ధన్ నాయుడు పంపిణీ చేశారు.

# భూహక్కు పత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి-ఘంటసాల :** రైతులకు భూమిపై శాశ్వత హక్కు కల్పించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని ఎంపిపీ వేమూరి రజని కుమారి తెలిపారు. ఆదివారం ఘంటసాల తాసిల్దార్ కార్యాలయం వద్ద యండకుదురు, బిరుదుగడ్డ గ్రామాలకు చెందిన 250 మంది రైతులకు వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం పత్రాలను ఎంపీపీ, ఏఎంసీ చైర్మెన్ వేమూరి వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు మాట్లాడుతూ రైతులుకు కలిగిన సొంత భూమిపై హక్కు కలగజేసేలా జగనన్న శాశ్వత భూహక్కు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. తహసీల్దార్ బి.రామానాయక్ మాట్లాడుతూ శాశ్వత భూహక్కు పథకం మరియు భూ రక్ష పథకం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాలిపర్రు సర్పంచ్ డి.శాంతకుమారి, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, రీ సర్వే డిటి శ్రీనివాస్, వీఆర్వోలు కర్రా నాగరాజు, నాగేశ్వరరావు, విలేజ్ సర్వేయర్ మానస తదితరులు పాల్గొన్నారు.



శాశ్వత భూహక్కు పత్రాలు అందిస్తున్న దృశ్యం

## మినిమం టైం స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** సమగ్ర శిక్ష ద్వారా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగు లను మినిమం టైం స్కేల్ ప్రకారం వేతనాలు పెంచాలని ఉద్యోగుల సంఘ జె ఏ సి, వైస్ చైర్మన్, పిటిఐ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ఎన్. దేవెంద్రరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొన్ని పత్రికలలో 23శాతం వేతనాలు పెంచు తున్నట్లు వార్తలు వచ్చాయని, అదే నిజమైతే చాలా అన్యాయమని గత 6 సంవత్సరాలు నుండి ఒక్క రూపాయి పెంచకుండా ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. 11వ పి ఆర్ సి ఇచ్చిన జి ఓ ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎం టి ఎస్ ఇస్తామని ఉత్తర్వులు ఇచ్చారు కాని నేటికి ఆమలు కాలేదన్నారు. సమగ్రశిక్షలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పార్ట్ టైం, కె జి బి వి లలో రాష్ట్రంలో 25వేల మంది పనిచేస్తున్నరని. ఇందులో కొన్ని విభాగాలకు అసలు వేతనాలు పెంచలేదన్నారు. ఇప్పుడు 23శాతం వేతనాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు అందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కనీసం వేతనాలు కూడా ఎం టి ఎస్ ప్రకారం ఇవ్వకపోతే ఎలా బతకాలని, తక్షణమే వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 20 వేల మంది భక్తు లు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, ఏర్పాట్లు పరిశీలించినట్లు తెలిపారు.

# ధరలు తగ్గించాలని ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-గన్నవరం :** నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సూరంపల్లి శివారు రామచంద్రాపురంలో ఆదివారం సిపిఎం నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యులు బతకడం కష్టంగా మారిందని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల కార్మికులు కర్షకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాని, కార్మికుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ప్రజలు పనిచేయాలని కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి టిడిపిలను ప్రజా సమస్యలపై ప్రశ్నించాలన్నారు. విద్యుత్ సరసాజీల పేరుతో పెరిగిన బారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెజవాడ తాతబ్బాయి, సోమిశెట్టి శ్రీనివాసరావు, శ్రీనివాస్, కే. ఏసుదాసు, ఆంతోని, రమేష్ పాల్గొన్నారు.



రామచంద్రపురంలో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

# వాలంటీర్‌ను వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** మహిళా వలంటీరుపై లైంగిక వేదింపులకు పాల్పడిన 2వ వార్డు కౌన్సిలర్ భర్త వణు కూరు సురేశ్ పై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీనాయకులు డిమాండ్ చేశారు. ఉయ్యూరు నగరపంచాయతీ 2వ వార్డుకు చెందిన దళిత వివాహిత, మహిళా వలంటీరుపై అదే వార్డు కౌన్సిలర్ భర్త వేదింపులను స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. వలంటీరుగా సేవలందిస్తున్న దళిత మహిళపై గత రెండునెలలుగా లైంగిక, మానసిక వేదింపులకు గురిచేస్తున్న సురేశ్ప కౌన్సిలర్, కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు ఆమెతోపాటు వెళ్లిన కుటుంబ సభ్యులపై కౌన్సిలర్ సుభద్రదేవి, కుటుంబ సభ్యులు పరుష పదజాలంతో దుర్భాషలాడి, దూషించడమే కాక చులకనగా మాట్లాడి బయటకు తోసివేయడం బాధాక రమని ఆందోళన వ్యక్తంచేశారు. ఈవిషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేసినా ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేయలేదని దీనిపై ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీసులను ప్రశ్నించగా శనివారం లోపు ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేస్తామనిచెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం పోలీసులపై అధికార పార్టీనాయకుల ఒత్తిడి ఉందని అర్థమవుతుం దన్నారు. ఇదిలా ఉండగా వైసీపీ నాయకులు రాజీకి రావాలని భయపెడుతూ కేసునమోదు చేయకుండా పోలీసులపైన కూడా ఒత్తిడి తెస్తున్నారన్నారని ఆరోపించారు. దిశ చట్టంప్రకారం వేదింపులకు పాల్ప డిన సురేశ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధిత మహిళ కు న్యాయం జరిగేలా జిల్లా ఎస్పీ దష్టికి తీసుకువెళ్లి నిర్లక్ష్యం వహించిన పోలీ సులపై చర్యలకు పోరాటానికి పిలుపుని స్తామని హెచ్చరించారు. ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడు జంపాన గుర్నాధరావు, పరిమి భాస్కర్, కౌన్సిలర్ పలియాల శ్రీనివాస్, పార్టీ నాయకులు కూనపరెడ్డి వాసు, బూరెల నరేశ్, ఈడే అంజిబాబు, కొడాలి శ్రీకాంత్, కొండా ప్రవీణ్, చలపాటి శ్రీను, సూదిమళ్ల రవీంద్ర తదితరలు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ 63 శాతం నమోదు

## • డిఎఒ జె.పద్మావతి



**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి :** జియో రీ ఫెన్సింగ్ విధానంలో ఈ క్రాప్ నమోదు జరుగుతోందని, సెప్టెంబర్ 15 నాటికి 63 శాతం నమోదైందని, నెలాఖ రుకు ఈ క్రాప్ నమోదు పూర్తి చేస్తామని కృష్ణాజిల్లా వ్యవసాయ అధికారి (డిఎఓ) జె.పద్మావతి తెలిపారు. ఖరీఫ్ సాగు విస్తీర్ణం ఈ నెలాఖరకు మరింత పెరుగు తుందన్నారు. యూరియా రైతులకు అందుబాటులో ఉండేలా లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తెలిపారు.

**ప్రశ్న:** జియో రీ ఫెన్సింగ్ విధానంలో ఈ క్రాప్ ఎలా నమోదు చేస్తున్నారు?

ధాన్యం సేకరణ, విత్తన సబ్సీడీలు, పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ పంట రుణాలు పొందడానికి ఈ క్రాప్ తప్పని సరి. అయితే గతంలో తలెత్తిన సమస్యలను నివారించేందుకు ఈ ఏడాది జియో రీ ఫెన్సింగ్ విధానంలో ఈ క్రాప్ నమోదు చేస్తున్నాం. ఈ విధానంలో ఆర్‌బికెలలో పనిచేసే వ్యవసాయ అసిస్టెంట్లు, అనుబంధ శాఖల సిబ్బంది పొలాల వద్దకు వెళ్ళే భూమి సర్వే నంబర్లు, సబ్ డివిజన్ ఆధారంగా పంట వివరాలను ప్రభుత్వం సూచించిన ప్రత్యేక ఫార్మెంట్‌లో తప్పులు లేకుండా నమోదు చేస్తున్నారు. సాగు చేసిన ప్రతి ఎకరం వివరాలు ఈ క్రాప్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.




**ప్రశ్న:** ఖరీఫ్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి? ఈ క్రాప్ ఎప్పటికి పూర్తవుతుంది?

జ: ఈ ఖరీప్ సీజన్‌లో జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో వరి, 15 వేల ఎకరాల్లో మినుము, వేరుశనగ తదితర పంటలు సాగవుతాయని అంఛనా. సెప్టెంబర్ 15 నాటికి 3 లక్షల 82 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటల సాగయ్యాయి. అవనిగడ్డ కోడూరు, నాగాయలంక, కృత్తివెన్న తదితర ప్రాంతాల్లో ఇంకా నాట్లు వేస్తున్నారు. సీజన్ చివరి నాటికి సాగు విస్తీర్ణం మరింత పెరుగుతుంది. ఇప్పటికి 2 లక్షల 40 వేల ఎకరాలు 63 శాతం విస్తీర్ణంలోని పంటల వివరాలను ఈక్రాప్‌లో నమోదయ్యాయి. ఈ నెలాఖరకు ఈ క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తవుతుంది.

**ప్రశ్న:** యూరియా కొరత, అధిక ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారా?

ఖరీఫ్ పంటలకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంది. 2023 ఆర్థిక సంవత్సరం ప్రారంభం ఏప్రిల్ నెలలో 9,900 టన్నులు నిల్వలు ఉన్నాయి. ఆగస్టు నెలాఖరుకు 28,764 మెట్రిక్ టన్నులు యూరియా వినియోగించారు. అయితే ఈ ఏడాది జులై చివరిలో కురిసిన వర్షాలకు లక్ష ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని పంటలు ముంపుకు గురయ్యాయి. తిరిగి నాట్లు వేసిన పొలాలకు, ముంపు బారిన పడిన పొలాలు కోలుకునేందుకు యూరియా ఎక్కువగా వేస్తున్నారు. అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేందుకు, దుకాణాల్లో యూరియా అధిక ధరలను నియంత్రించడానికి చర్యలు తీసుకుంటున్నాం. దీనిలో భాగంగానే దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇక ముందు కొనసాగిస్తాం.

**ప్రశ్న:** ప్రభుత్వ పథకాలు రైతులకు సక్రమంగా అందుతున్నాయా?

ప్రభుత్వ పథకాలను రైతులకు అందిస్తున్నాం. రైతు భరోసాతో పాటు విత్తనాలు రాయితీపై అందించడం జరుగుతోంది. 2021-22 సంవత్సరంలో డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో 40 శాతం సబ్సీడీపై వ్యవసాయ పరికరాలను అందించడం జరిగింది. రూ. 5.06 కోట్లు సబ్సీడీని 235 గ్రూపులకు 1426 మంది రైతుల ఖాతాలో యంత్ర పరికరాలను అందించడం జరిగింది.



పతకాలు పొందిన క్రీడాకారులు

## 33 పతకాలతో కృష్ణా ముందంజ

**ప్రజాశక్తి-గన్నవరం :** ఈ నెల 12వ తేదీ న తూర్పు గోదావరి జిల్లా కాకినాడ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల అండర్ 10,12 బాల బాలికల ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి కష్ణా జిల్లా జట్టు 33పతకాలతో ముందంజలో నిలిచినట్లు కష్ణా జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, శిక్షకులు ధనియాల నాగరాజు ఆదివారం తెలిపారు. అండర్ 10,12 బాల, బాలికల ఇప్పి, ఫోయిల్, శాబర్ మూడు విభాగాల నుండి 28 గ్రూప్ లో మరియు 5 వ్యకిగత విభాగాలలో మొత్తం 33 పతకాలను కష్ణా క్రీడా కారులు పతకాలను కైవసం చేసుకున్నట్లు అయన తెలిపారు. తక్కువ సమయం లో అత్యంత ఆదరణ పొందిన క్రీడగా కష్ణా జిల్లాలో ఫెన్సింగ్ క్రీడ లో బాల బాలికలు రాణించడానికి జిల్లా ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగం సతీష్ బాబు అందించి ప్రోత్సాహమే అని నాగరాజు తెలిపారు. భవిష్యత్తులో కష్ణా జిల్లాలో ఉత్తమ ఫెన్సింగ్ క్రీడా కారులను తయారు చేసి జాతికి అందించేందుకు కష్ణా జిల్లా ఫెన్సింగ్ సంఘము కషి చేస్తున్నట్లు ధనియాల వివరించారు.



## యువజనోత్సవాల్లో గుడ్లవల్లేరు విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీలలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ పోటీలు స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 16వ తేదీ కష్ణా జిల్లా స్థాయి లో 15 నుండి 29 సంవత్సరాల వయసులో గల యువతీ, యువకులకు సాహిత్య మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. సంస్కృతి పోటీలో భాగంగా నిర్వహించిన జానపద నత్య గ్రూప్, జానపద నత్యం సోలో జానపద గేయము గ్రూప్ మరియు జానపద గేయము సోలో విభాగాలలో ప్రథమ బహుమతి, జానపద నత్యం గ్రూప్, జానపద గేయం సోలో విభాగంలో ద్వితీయ బహుమతులను తమ పాలిటెక్నిక్ విద్యార్థిలే సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అదేవిధంగా లైఫ్ స్కిల్స్ కేటగిరి విభాగంలో నమూనా తయారీ పోటీలలో కూడా గుడ్లవల్లేరు విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచిన విద్యార్థులు త్వరలో జరగబోయే రాష్ట్ర యువజన ఉత్సవాల్లో పాల్గొనడానికి అర్హత సాధించినట్లు తెలిపారు. విజేతలను మరియు వారికి శిక్షణ ఇచ్చిన ఎస్ ఫణి కుమార్, సుభద్ర, సరళ లను సంస్థల చైర్మన్ డాక్టర్ వల్లూరు పల్లి నాగేశ్వరరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ, కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎస్ ఎస్ ఎస్ వి రామాంజనేయులు ప్రిన్సిపల్ రాజశేఖర్ అభినందించారు.

## కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలం వెలుగోలు గ్రామంలో, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు కోనేరు శ్రీనివాసరావు అధ్యక్షతన జనసేన పార్టీ సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ వాలంటీర్ పసుపులేటి రవికుమార్ పాల్గొన్నారు.

## దళిత రక్షణయాత్ర జయప్రదం చేయండి

**విస్సన్నపేట :** 17 నుండి 26 వరకు దళితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దళిత రక్షణ యాత్ర కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యూయు) ఆధ్వర్యంలో తాతకుంట్ల, గౌరవపాలెం, మారేమండ, మిట్టగూడెం, నరసాపురం గ్రామాలలో బైకు యాత్ర చేశారు. ఈ యాత్రలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లవరపు కుటుంబరావు, మేకల జ్నానరత్నం వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు విస్సంపల్లి.నాగరాజు గ్రామాలలో దళితుల సమస్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోట కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టి సంక్షేమం కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లో కేటాయించిన నిధులను నిలుపుదల చేసి ఆ నిధులను నవరత్నాలకు బదిలీ చేయడం దారుణం అన్నారు. రానున్న ఎన్నికల్లో దళితుల పల్లెలు అభివద్ధి చేసేవారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. నేడు రాజ్యాంగం సక్రమంగా అమలయే పరిస్థితి లేదని, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయి అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెరగాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీల అభివద్ధికి ఖర్చు చేయాలని, జనాభా పరంగా ఎస్సీ, ఎస్టీలు 18 శాతం ఉన్నారని ఆ ప్రాతిపదికనే బడ్జెట్ లో నిధులు కేటాయించి వీరిని అభివద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలేటి.నాగేశ్వరావు, రాంపండు, పొతయ్య, సంజీవరావు, బాలస్వామి,నందిపోగు చంటి, డోలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పండుగ కొనుగోళ్లలో మహిళ

## సందడిగా నగరం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** తెలుగు పండుగలలో వినాయక చవితికి ఓ ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో సోమవారం వినాయక చవితి పండుగ జరుపుకునేందుకు నగరంలోని పలు ప్రాంతాలలో చలువ పందిళు ఏర్పాటుచేసి ఇప్పటికే పెద్ద పెద్ద వినాయకుని విగ్రహాలతో సిద్ధం చేస్తున్నారు. పిల్లా పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పండుగను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం నగరంలోని పలు ప్రాంతాలు సంబంధిత పత్రి, కొబ్బరికాయలు, వివిధ రకాల పండ్లు, పూలు, వినాయక ప్రతిమలను అమ్మకంతో సందడిగా మారిపోయింది. స్థానిక ప్రజలు కొనుగోలు కోసం రోడ్లపైకి తరలి రావటంతోరోడ్లుట్రాఫిక్‌మయంగా మారిపోయాయి.

## ఆర్థిక సాయం

**నందిగామ :** నందిగామ నియోజకవర్గంలో ముస్లిం కుటుంబాలకు ఎన్నో సందర్భాలలో ఆర్థికంగా, ప్రత్యేకంగా, పరోక్షంగా, రంజాన్ తోఫా మసీదులకు నిధులు, ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత అందించిన ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కంచికచర్ల మండలంలోని చెవిటికల్లు గ్రామంలో కాలనీ లో షేక్ బడే మియా నివాసం ఉంటున్నారు. గతంలో భాష్యం పబ్లిక్ స్కూల్లో పనిచేస్తుండగా కరెంట్ షాక్ కొట్టడంతో కాలు చెయ్యి రెండు పనిచేయడంలేదు. ఈ మధ్య కాలికి ఇన్ఫెక్షన్ రావడంతో ఆపరేషన్ చేయాల్సి రాగా కరిముల్లా వద్దకు బడే మియా కుటుంబ సభ్యులు రావడంతో సర్జరీకి ఆర్థిక చేయూతనిచ్చారు.

## చవితి శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-విజయవాడ :** నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ విజయవాడ నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ... శాంతి, సామరస్యపూర్వకమైన జీవితాన్ని ప్రజలందరికీ ప్రసాదించాలని కోరారు. ప్రజలకు అందరికి శాంతి. సమర్ధ్యలతో కూడిన జీవితాన్ని గడపడానికి విఘ్నేశ్వరుడు దీవెనలు ప్రసాదించాలని కోరారు. పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి భక్తి, శ్రద్ధాతో జరుపుకోవాలని కోరారు. సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.



వైద్యశిబిరానికి హాజరైన మొగల్రాజపురం స్థానికులు

## ఉచితంగా రక్తపరీక్షలు

**మొగల్రాజపురం :** ఆదివారం మొగల్రాజపురం విజిఆర్ డయాబెటిక్స్ హాస్పటల్ ఆధ్వర్యాన ఉచిత షుగర్, బిపి పరీక్షలు చేసి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సిపిఎం, భగత్‌సింగ్ గ్రంథాలయంలో అమరావతి కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యాన ఉచిత కంటి పరీక్షలు చేశారు. కంటి ఆపరేషన్ అవసరమైనవారికి ఆరోగ్యశ్రీ పథకంలో కంటి ఆపరేషన్స్ చేస్తామనిడయాబెటిక్ వైద్యులు డాక్టర్ జెఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. మొగల్రాజపురం ప్రజానీకం ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో వచ్చి వినియోగించుకున్నారు. ఉచిత వైద్యశిబిరానికి వచ్చి సేవలందించిన డాక్టర్లకు, జూనియర్ డాక్టర్లకు, టెక్నికల్ సిబ్బందికి సిపిఎం మొగలరాజపురం శాఖల తరపున కతజ్ఞతలు తెలియజేశారు. వాలంటీర్ బందంగా లంకవలస ధర్మారావు, కనకారావు, ఆటోబాబు, వెన్నెల ప్రసాదరావు, దావులూరి కోటేశ్వరరావు, పెదర్ల నవీన్ వ్యవహరించారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మురహరి రావు, శ్రీనివాసరావు ఉచిత వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.




మాట్లాడుతున్న మురళీమోహన్

## సంతాప సభ

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ గౌరవ అధ్యక్షులుమహ్మద్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ సంతాప సభ దారుల్ ఉలూమ్ ఫెస్టినే హజ్రత్ సయ్యద్ షా బుఖారీ కర్బలా మైదానం లంగర్ ఖానా, బి. కాలనీ, కొండ పల్లిలో నిర్వహించి నట్లు ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమానికి పీసీసీ ఉపాధ్యక్షులు ధనేకుల మురళీమోహన్ రావు విజయవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, స్టేట్ లీగల్ ఛైర్మెన్ వి గురునాధం, స్టేట్ ప్రొఫెషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డీ సోమశేఖర్, మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నల్లమోతు ప్రసన్న, పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్ పాల్గొని జిలాని పార్టీకి చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్, ధనేకుల మురళీమోహన్‌రావు, నరహరిశెట్టి నరసింహారావు, వడ్డీ సోమశేఖర్ వారి గురించి మాట్లాడారు. వారి కుటుంబ సభ్యులకు, వారి కుమారులైన ముక్తియార్, సూఫీ బాబా అల్తాఫ్ రజాలకు పార్టీ తరుపున తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సంతాపసభలో పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్,చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, మైనార్టీ నాయకులు అన్సారీ, వైస్సార్సీపీ నాయకులు మిక్కిలి శరభయ్య, కాంద్రకొండ ఆంజనేయులు, ఐఎసి ఆనందరావు, అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, పిట్టల నాగేశ్వరరావు దార్ల నరసింహారావు, గింజుపల్లి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ సంతకాల సేకరణ

**విజయవాడ :** నగరంలోని పలు సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు. మాకినేని బసవ పున్నయ్య స్టేడియం జిమ్‌లో శిథిలమైన పరికరాలను తొలగించి క్రొత్తవి ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, ఆదివారం పండుగలు సెలవు దినాలలో క్రీడాకారులకు కేటాయించాలని, డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ కమిటీ డిమాండ్ క్రీడాకారులు వాకర్లు యువజన విద్యార్థుల నుండి సంతకాలు సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎస్‌కె నిజాముద్దీన్ మాట్లాడుతూ మాకినేని బసవ పున్నయ్య స్టేడియం వామపక్షాల ఆధ్వర్యంలో నిర్మించబడినదని స్టేడియం క్రీడాకారులకు వాకింగ్ చేసుకునే వారికి ఉపయోగపడాలని పేరుతో ఆనాడు ఈ స్టేడియం నిర్మాణం జరిగినదని అన్నారు. రాష్ట్రంలో విజయవాడ నగరంలో వైసిపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. స్టేడియంలో మరింతగా ఆధునీకరిస్తామని పరికరాలన్నీ ఏర్పాటు చేస్తామని గతంలో మాట ఇచ్చిన పెద్దలు మొహం చాటేసుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని విమర్శించారు. సింగ్ నగర్ పాయకాపురం సత్యనారాయణపురం కేదారేశ్వరపేట బాప్టిస్ట్ పాలెం ఈ ఏరియా మొత్తానికి ఏకైక స్టేడియం అని క్రీడాకారులు ఆదివారాలు సెలవుల్లోనైనా ఆడుకుందామంటే కొన్ని సందర్భాలలో అనుకూలంగా లేని పరిస్థితి కూడా ఉందని అన్నారు. స్టేడియం ఈ ప్రాంతంలో ఉన్న పేద మధ్యతరగతి యువతీ యువకులు విద్యార్థుల సౌకర్యార్థం మరింతగా ఆధునికరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ దుర్గాప్రసాద్, అంజిబాబు, సాయి, ఎస్ కె రసూల్ తదితరులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

## విశ్వకర్మ జయంతి



పటమటలో విశ్వకర్మ ర్యాలీ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక భవానీపురం లోగల ఎన్టీఆర్ జిల్లా వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విరాట విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిలుగా పాల్గొని విశ్వకర్మ భగవాన్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **జగ్గయ్యపేట:** లోకంలో రకరకాల వత్తులకు అధ్యుడైన విశ్వకర్మ జయంతిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పండుగగా సెప్టెంబర్ 17వ తేదీన అధికారికంగా ప్రకటించారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ విప్ ఉదయభాను స్వగహంలో విశ్వకర్మ జయంతి సంధ్బంగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ సహస్ర బహుగా, సహస్ర చక్షుగా, సహస్ర ముఖుడుగా అన్ని వేదాలలో వర్ణించబడిన గొప్ప వ్యక్తి విశ్వకర్మ అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పండుగగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రకటించడం అభినందనీయం అన్నారు. **విజయవాడ అర్బన్ :** పటమటలోని విశ్వకర్మ జయంతి సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి విజయవాడ తూర్పు నియోజకవర్గ కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ అన్ని తరగతుల వడ్రంగి మేస్త్రీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పటమట కృష్ణవేణి స్కూల్ వద్ద బ్యానర్‌తో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ పటమట కృష్ణ వేణి స్కూల్ నుంచి సిపి ఆఫీస్, రైల్వే ఫంక్షన్ హాల్ వరకు జరిగింది. అనంతరం జరిగిన సభలో పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొబ్బర తెగులుతో దగ్గులు

### ఆందోళనలో మిర్చి రైతులు

**ప్రజాశక్తి - ఎ.కొండూరు** గడిచిన మూడు ఏళ్లుగా మిర్చి రైతును తామర పురుగు, నల్లనల్లి వంటి తెగుళ కంటిమీద కొనుకు లేకుండా చేస్తున్నాయి. ఈ సంవత్సరం సాగు ఆరంభంలోనే బొబ్బర తెగులు (జెమినీ వైరస్) రైతును కోలుకోకుండా చేస్తున్నాయి. మిర్చి నారు పొలంలో నాటిన 15 నుండి 20 రోజుల వ్యవధిలోనే బొబ్బర తెగులు పైరుకి సోకుతుండటంతో ఈ తెగులు ఎన్ని రకాల మందులు పిచికారి చేసిన నివారణ కాకపోవడంతో రైతులు సాగు చేస్తున్న మిర్చి తోటలను కొందరు దున్ని మరలా నాటుతుండగా మరికొందరు నాటిన పైరును పీకి మరలా నాటుతున్నారు. దీంతో మిర్చి సాగు చేస్తున్న రైతులకు నారు కొనుగోలే తలకు మించిన భారంగా మారింది. ఎకరానికి 15 నుండి 20 వేల వరకు అయ్యే ఖర్చు ప్రస్తుతం రెండోసారి సాగు చేయడం వల్ల ఎకరానికి నారు కొనుగోలుకే 30 నుండి 40 వేల వరకు ఖర్చు అవుతున్నట్లు రైతులు చెప్తున్నారు. నల్లనల్లి తామర పురుగు తెగుళ్ల పైరు కాపు దశకు వచ్చే తరుణంలో వచ్చేవని బొబ్బర తెగులు మాత్రం మొక్కలు నాటిన నుండి సోకటం వల్ల రైతులు ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గత సంవత్సరం మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండడం వల్ల గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రైతులు మిర్చి సాగు వైపు మొగ్గు చూపారు గత సంవత్సరం ఏ కొండూరు మండలంలో 1400 హెక్టార్లలో మిర్చి సాగు చేయగా ఈ సంవత్సరం 1600 హెక్టార్లలో సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖాధికారుల ద్వారా తెలుస్తోంది. ఈ బొబ్బర తెగులు నివారణకు సలహాలు ఇవ్వవలసిన సంబంధిత శాఖ అధికారులు సైతం రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంవత్సరం మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని పలువురు మిర్చి రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.



బొబ్బర తెగులు సోకిన మిర్చి పైరుకు మందు పిచికారీ చేస్తున్న రైతు

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
5
సోమవారం 18 సెప్టెంబర్ 2023



## పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని బొడ్డపాడు గ్రామంలో ఆదివారం జగద్గురువు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య మార్గదర్శకత్వంలో జాజుల పెద నాగేశ్వ రావు ఇంటి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభోత్సవం ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ పిరమిడ్ సేవాదళ్ మాజీ అధ్యక్షులు బ్రహ్మర్షి జక్కా రాఘవ రావు చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులుగా ఆంధ్రప్రదేశ్ పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ వి . శివనాగకష్ణ, కష్ణా జిల్లా పిఎస్-ఎస్ఎం అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి , మానస సరోవరం పిరమిడ్ ధ్యాన ఆశ్రమం నిర్వాహకులు శ్రీ కల్లం రామిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పి ఎస్ ఎస్ ఎమ్ ఉపాధ్యక్షులు శ్రీ గాంధీ , కాకినాడ జిల్లా పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ శ్రీమతి అనిత , శాఖాహార ర్యాలీల సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీ బండి శ్రీనివాసరావు , కష్ణాజిల్లా పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ మరియు బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ రావు , ఉప సర్పంచ్ కె . శివశంకర్ , గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్డపాడు మరియు చిన పులిపాక గ్రామాల్లో పెద్ద ఎత్తున శాఖాహారం గురించి ప్రచారం చేస్తూ "మహాకరణ శాఖాహార సద్భావన ర్యాలీ" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## రోడ్లు కిటకిట

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** వినాయక చవితి పండుగ పుష్కరించుకొని మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో ఆదివారం సాయంత్రం నుండి పూజకు కావలసిన సామాగ్రిని భక్తులు పెద్ద సంఖ్యలో విక్రయించారు. ఈ సంవత్సరం ప్రతి గ్రామంలో ప్రతివాడ వినాయకుని విగ్రహాల ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చేందుకు సిద్ధం చేస్తున్నారు.



# డాక్టర్ కుర్రా శ్రావ్యకు పలువురి అభినందనలు

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన డాక్టర్ శ్రావ్యకు అభినందనలు తెలు పుతూ ఆదివారం ఐద్వా, నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం, శ్రీనివాస విద్యాసంస్థలు ఆధ్వర్యంలో సన్మాన అభినందన సభ జరిపారు. శ్రీనివాస కాలేజీ ప్రిన్సిపాల్ జక్క గోవర్ధన్ రావు మాట్లాడుతూ ధైర్య సాహసాలతో కూడిన కషి పట్టుదల అకుంఠ దీక్ష కలిగిన డాక్టర్ శ్రావ్య దీశాలి అని కొనియాడారు. కాటూరు గ్రామంలో సుపరిచితురాలైన డాక్టర్ జ్యోతి మనుమరాలు కావడం ఉయ్యూరు మండలం ప్రాంత వాసులకు గర్వకారణం అని ఐద్వా జిల్లా కార్యదర్శి వి.జ్యోతి అన్నారు. డాక్టర్ కుర్రా శ్రావ్య ఎత్తయిన ఎవరెస్టు శిఖరం చాలా ధైర్య సహసలతో ఎవరెస్టు శిఖరం అధిరోహించారని అన్నారు. అంతర్జాతీయ వైద్యుల బందంలో పని చేస్తూ భారత ఉత్తమ వైద్యురాలుగా కేంద్ర ప్రభుత్వం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారని తెలిపారు. డాక్టర్ శ్రావ్యకు సన్మానం చేయడంతో పాటు సైన్స్ విద్యార్థులకు వైద్య విద్య పట్ల అవగాహన కల్పించారు.



శ్రావణిని అభినందిస్తున్న దృశ్యం

అలాగే ఆమె ప్రతిభ ధైర్య సాహసాల లక్ష్యాన్ని చేరుకున్న శ్రావ్యని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వీరమాచనేని జ్యోతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో శ్రావ్య తల్లిదండ్రులు సావిత్రి, చంద్రశేఖర్ ఆజాద్,సాహెల్ ,ఐద్వా నాయకురాలు కీర్తి, నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం ట్రెజరర్ కోసూరు శివ నాగేంద్రం,విజ్ఞాన కేంద్రం బాధ్యులు నిమ్మది గోపాల్ ,సీఐటీయూ నాయకులు బి.రాజేష్, ఇస్మాయిల్, బాజిబాబు తెల్లకులా, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మంచి భవిష్యత్తు

**ప్రజాశక్తి-గన్నవరం :** క్రీడలతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మడుపల్లి బాలకష్ణ పేర్కొన్నారు. ఆదివారం గన్నవరం బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ నందు పాఠశాల క్రీడా సమైక్య 67వ క్రీడలు మండల స్థాయి క్రీడలలో గెలుపొందిన విజేత లకు గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ వాకర్స్ అసోసియేషన్ లో ఉన్న మిత్రులు వీసం ప్రసాదరావు, వి ఏ విజయ్ కుమార్, పువ్వల ఆదినారాయణ, బాబ్జి, వీసం నరసింహారావు, పిఎస్ఎస్ఎన్ శ్రీనివాస్, పిడికెవి ప్రసాద్, వజ్రాల శ్రీనివాసరెడ్డి, వివి కష్ణమోహన్, వి ఎలీషా డి.ఎస్, ముక్కామల సుబ్బారావు, షేక్ మహబూబ్ జానీ,



నవోదయ కోచింగ్ సెంటర్ ఎస్ డి లాల్, భాను ప్రకాష్ రెడ్డి , ఎమ్మెస్ కే మోహన్, మడుపల్లి బాలకష్ణ మూర్తి సహకారంతో అందించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ అధ్యక్షులు మడుపల్లి బాలకష్ణమూర్తి సెక్రటరీ వీసం ప్రసాదరావు పాల్గొన్నారు.

# కోడిపందేలతో జీవితాలు నాశనం: డిఎస్పి



మాట్లాడుతున్న డిఎస్పి శ్రీకాంత్

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** పేకాట కోడిపందాలను ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని గుడివాడ డిఎస్పి పి. శ్రీకాంత్ అన్నారు మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో లోని పంచాయతీ కార్యాలయం వద్ద పేకాట కోడిపందాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ పేకాట కోడి పందాలు ఆడి బాగుపడి సంపాదించిన వారిని ఒక్కరినైనా చూపగలరా అని ప్రశ్నించారు. సమాజంలో మార్పు వస్తేనే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా వద్ధి చెందుతారని అన్నారు. గ్రామాలలో యువత ఓ కమిటీ లాగా ఏర్పడి గ్రామంలో జరిగే పేకాట కోడి పందాలపై సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. తన 30 సంవత్సరాల పోలీస్ జీవితంలో పేకాట కోడిపందాలు ఆడి సంపాదించిన వారు ఎవరూ లేరని, కుటుంబాలను నాశనం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటనారాయణ, పెదపారుపూడి ఎస్సై పి నాగకళ్యాణి, సర్పంచి అప్పికట్ల ఆశాజ్యోతి, చీకుర్తి వరప్రసాద్, మండవ జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం జిల్లా కలక్టర్ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీలు ఘనంగా నిర్వహించారు.కలక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కలక్టరేట్ ఏఓ, ఏఎస్ ఎన్.రాధిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా రవాణా శాఖ అధికారి పి. సీతాపతి రావు, మచిలీపట్నం రవాణా శాఖ అధికారి నాయక్,మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మసిగుడ్డ కుర్రాడు !

వాడు ఎక్కడి వాడో తెలీదు..
ఎవరి చేత కనబడ్డాడో అసలే తెలీదు..
అమ్మ పాలు తాగినట్టు లేడు
నీతి నియమాలనే ఖచ్చితంగా తాగినట్టున్నాడు!

ఎప్పుడు అధర్మం పెచ్చు పెరిగితే
అప్పుడు సష్టించుకుంటానన్న కష్ణ పరమాత్ముడు
వస్తాడో రాడో తెలీదు కానీ..
దుమ్ము కొట్టుకు పోయిన నా స్కూటరును
మార్కెట్ ముందు ఆపినప్పుడల్లా
మసి గుడ్డతో వాడు మెరుపులా ప్రత్యక్ష మవుతాడు!
మురికిపట్టిన నా బండిని
ముత్యపు చిప్పలా మెరిపిస్తాడు!

ఆఫీసుల దగ్గరా, మార్కెట్ దగ్గరా
హెూటళ్ల దగ్గరా, బస్టాండ్ దగ్గరా
తారసపడే వాడు ఎక్కడి వాడో తెలీదు!
కనిపించిన బండి నల్లా
చిట్టి చేతులతో చక్కగా తుడిచేస్తాడు!

నిండా పదేళ్లు ఉంటాయో లేదో
తుడిచి పది నిముషాల్లో మాయమవుతాడు!

అయిదు వేళ్ళు నోట్లోకెళ్ళాలంటే
పదివేళ్ళూ కష్టపడి పనిచేయాలన్న మంత్రం
అప్పుడే వాడికెవరు నూరి పోసారో ఏమో
అవపోసన పట్టేసినట్టున్నాడు అప్పటికే

ఇంతా చేసి వాడు ఆశించేది ఓ రూపాయి బిళ్లే
దానికే వాడి ముఖం రూపాయంతవుతుంది చిరునవ్వు తో..
అర్ధ రూపాయిచ్చినా ఆ నవ్వులో మార్పేమీ ఉండదు

వచ్చిన రూపాయ తో వాడు నాయర్ బడ్డీ లో
ఇడ్లీ కొనుక్కుని ఆబగా తింటుంటే..
"కష్టే ఫలి" అన్న నానుడి
వాడి ముఖంలో విశ్వరూపం దాల్చి కనిపిస్తుందక్కడ!

పొట్ట నింపుకునేందుకు
పక్కవాడి పొట్టను కొట్టే పెద్ద మనుషులు..
పట్టా చేతిలో ఉందని
ఒల్లంచడం మానేసి దిక్కులు చూస్తున్న
యువ మేధావులు..
కూర్చుని తింటూ కునికిపాట్లు పడుతున్న వాళ్ళు..
ఈ పసివాడి ముందు మరుగుజ్జులా కనిపిస్తుంటే
ఈ మసిగుడ్డ కుర్రాడు మాత్రం వాళ్ళ ముందు
శ్రీ మహా విష్ణువులా దర్శనమిస్తున్నాడు!

వాడిని శ్రామికుడో..యాచకుడో..ఏమనాలో తెలీదు
ఒక్కటి మాత్రం తెలిసింది..!
బండిని శుభ్రం చేసుకోలేని నా నిర్లక్ష్యం, నిర్లిప్తత
ఈ బుడతడి బొజ్జను ఓ పూట నింపిందని..
నా లాంటి వాళ్ళు
మరింత మంది ఉంటే బాగుండునని!
(ముప్పైఏళ్ల క్రితం బందరు లో కనబడ్డ ఇలాంటి ఓ బాలుడి ని ప్రత్యక్షంగా చూసి అప్పుడు స్పందించి రాసిన కవిత)

- వసుధ- 9490832787

# మట్టి గణపతే మేలు..



**ప్రజాశక్తి-గన్నవరం :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయకుడు ప్రతిమలు విగ్రహాలు వినియోగం పై ప్రజల్లో అదరణ మరింత పెరిగింది. ప్రథమ పూజలు అందుకునే లంబోదురుడు విఘ్న వినాయకుడు అరాధిస్తే ఏ కార్యం చేపట్టిన విజయవంతం అవుతుందని ప్రజలకు ప్రగాడ విశ్వాసం. అంతటి మహిమ గల గణనాధుడుని ఈనెల 18 న వినాయకచవితి పండుగ సందర్భంగావాడవాడల పూజించేందకు సిద్ధమవుతున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు వఅన్ని ప్రాంతాల్లో ఉరువాడ ఘనంగా నిర్వహించేందకు గణేష్ ఉత్సవ కమీటిలు, ప్రజలు రడి అవుతున్నారు. దేశవ్యాప్తంగా పిల్లలు ,పెద్దలు అనే బేధం లేకుండా అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగ వినాయకచవితి , వీధివీధినా కొలువుదీరే విగ్రహాలు , రంగు రంగు విద్యుత్తు వెలుగులతో వినాయక ఉత్సవాలు సంబరాలు అంబరాన్నంటనున్నాయి . రసానాయలు కలిసి రంగులు కూడిన వినాయకుడి విగ్రహాలు,ప్రతీమలు వద్దు... ప్రకతి సహజ సిద్ధంగా దొరికే మట్టితో తయారుచేసిన విగ్రహాలు, ప్రతీమలు ముద్దు అంటూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ ప్రేమకులు సూచిస్తున్నారు. మట్టి గణపతులను గహాలు, పందిళ్లు పెట్టి పూజంచాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. చవితి వేడుకల హడావుడిలో ఆకర్షణీయంగా కనిపించే రసాయన విగ్రహాల వల్ల జరిగే పర్యావరణ హాని గురించి మరచిపోతున్నారు. మట్టి గణపతితో ఉండే మేలును వదిలేస్తున్నారు .వినాయకచవితి దగ్గర పడటంతో గణపతి విగ్రహాల కొనుగోలు ఊపందుకున్నాయి విగ్రహాలను మట్టితో తయారు చేస్తే ఏటువంటి ముప్పు ఉండదు. నిమజ్జనం చేసిన వెంటనే నీటిలో సులువుగా కరిగిపోతాయి. నీరు , పర్యావరణ కలుషితానికి అవకాశం ఉండదు . దీనివల్ల మట్టి వినాయకుల తయారీదారులకు పూర్తిస్థాయి ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయి . ప్రకతితో మమేకమయ్యేలా మట్టి గణపతులను పూజించడం శ్రేయస్కరమని శాస్త్రం కూడా చెబుతోంది . రసాయన విగ్రహాలతో హాని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీలో ముడిసరుకుగా జిప్సంతో పాటు వివిధ రసాయనాలు కలిపి అలంకరణకు ప్లాస్టిక్ , ధర్మకోల్ వాడటం వల్ల నిమజ్జనం అనంతరం విగ్రహా వ్యర్థాలు నీటిలో కరగపోగా కాలుష్యాన్ని పెంచుతున్నాయి . కలుషితమైన నీటిని పంట పొలాలకు వాడటంతో మనం తినే ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయి . చెరువులు , కుంటలు . కలుషితమై శరీరంలో నరాలు , కళ్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి . కలుషిత నీటిని వాడటం వల్ల చర్మ సంబంధిత క్యాన్సర్లు , డయేరియా లాంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు . విగ్రహాల వినియోగం పై అవగాహనే ముఖ్యం రంగురంగుల విగ్రహాలు స్థానంలో మట్టి గణపతులకు పూజ చేయాలని వివిధ స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తూ , ఉచిత మట్టి విగ్రహాల పంపిణీని కూడా చేపడుతున్నాయి . రసాయన విగ్రహాలు అటు పర్యావరణానికి , ఇటు మానవాళికి హాని కలిగిస్తాయి . మట్టి గణపతులనే పూజించాలని పర్యావరణవేత్తలు , స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సూచిస్తున్నారు .

# కృష్ణలంక హైవేపై ట్రాఫిక్ టెర్రర్


కృష్ణలంక హైవేపై నిలిచిన ట్రాఫిక్

**ప్రజాశక్తి-విజయవాడ**

కృష్ణలంక హైవేపై ట్రాఫిక్ టెర్రర్‌తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి(కృష్ణలంక)పై అడుగడుగునా ట్రాఫిక్ నిత్యం స్తంభిస్తుంది. బస్‌స్టేషన్ ఎదురు నాలుగు కూడలి జంక్షన్, దీని సమీప రైల్వే అండర్ బ్రిడ్జీ, రాజీవ్‌గాంధీపార్కు, ఫ్లైఓవర్, కాళీమాత ఆలయం, పోలీస్‌స్టేషన్ జంక్షన్, అలాగే సత్యంహెూటల్ కూడలి తదితర ప్రాంతాల్లో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో, మరీ ముఖ్యంగా పండుగలు, విద్యార్థులకు సెలవులిచ్చిన రోజుల్లో ట్రాఫిక్ జామ్ అవుతుంటుంది. హైదరాబాద్ టు కలకత్తా (వయా)విజయవాడ, అలాగే విజయవాడ టు హైదరాబాద్, అలాగే చెన్నై రూట్లో వెళ్లాల్సిన వాహనాలు కృష్ణలంక ప్రధాన రహదారిపై నుంచి రాకపోకలు జరుగుతుంటాయి. రోజుకు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. వీటితో పాటు బస్‌స్టేషన్ ఎదురు రహదారిపై ప్రయివేటు ట్రావెల్స్, జీపు, కార్లు పార్కింగ్ నిరోధించే పేరుతో ఆర్టీసి సర్వీసులను సాయంత్రం నుంచి ఉదయం వరకు పార్కింగ్ చేస్తుండటంతో, అధిక సంఖ్యలో వాహనాల రాకపోకల సమయములో రహదారి కుదించుకుపోతూ ట్రాఫిక్ స్తంభిస్తుంటుంది. రహదారి విస్తరణ సందర్భంగా భవిష్యత్‌లో ఎదురయ్యే ట్రాఫిక్ ఇబ్బందుల రిత్యా, ప్రతి డివిజన్ పరిధిలో సబ్-వే ఏర్పాటు చేయాలని ఆనాడు కృష్ణలంకలోని ఆయా డివిజన్ల ప్రజల నుంచి వ్యక్త అయిన డిమాండ్, ప్రమాదాల నివారణకు సబ్‌వేలను ఏర్పాటు చేయాలని వామపక్షాలు చేసిన ఆందోళనలను పట్టించుకోకుండా రహదారి నిర్మాణం పూర్తి చేశారు. అయితే నిత్యం కృష్ణలంక నుంచి నగరంలోకిఈ ప్రధాన రహదారిపై నుంచే రాకపోకలు జరుపుతుంటారు. కృష్ణలంక 22, 21, 20, అలాగే 18, 17, డివిజన్లలోని ప్రజలు రహదారిని దాటుతూ నగరంలోకి రావాల్సి వస్తోంది. పాత ఫైర్‌స్టేషన్ ఎదురుగానే సబ్-వేను ఏర్పాటు చేశారు. మిగిలిన డివిజన్ల పరిధిలో ఎటువంటి సబ్‌వే సదుపాయం లేదు. ఈ ఏర్పాటు చేసిన సబ్-వే అన్ని డివిజన్ల ప్రజలకు అందుబాటులో లేక, ఎక్కువ మంది మెట్లు ఎక్కి ప్రధాన రహదారిని దాటుకుంటూ విఫరీతమైన ట్రాఫిక్ మధ్యలో గుండా అతి ప్రమాదకర స్థితిలో ప్రయాణించాల్సి రావడం, పెరిగిపోయిన ట్రాఫిక్, కనీస ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీసులు లేకపోవడంతో ఏ నిమిషం ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయోనని ప్రజలు భీతిల్లిపోతున్నారు. వారధి నుంచి సత్యం హెూటల్, పోలీస్టేషన్, బస్‌స్టేషన్, రైల్వే అండర్ బ్రిడ్జీ ఈ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన రహదారిపై అనేక ప్రమాదాలు చోటుచేసుకొని ప్రాణాలు గాలిలో కలిసిపోయిన పరిస్థితులు అధికారులకు సైతం తెలియంది కాదు. పోలీసు రికార్డులకు ఎక్కని అనేక ఘటనలు లేకపోలేదు. ట్రాఫిక్ స్తంభించినప్పుడు, ఏవైనా ఇబ్బందులు ఎదురయినప్పుడు ప్రధాన రహదారికి ప్రత్యమ్నాయంగా ఏర్పాటు చేసిన ఫీడర్ రోడ్డుకిరువైపులా ఆక్రమించుకొని ఆ రహదారి కూడా కుదించుకుపోయింది. ప్రధాన రహదారిపై పెరిగిపోయిన ట్రాఫిక్, దీనిని నియంత్రించడానికి పోలీసు వ్యవస్థ కానీ, ట్రాఫిక్ నియంత్రణ తెలిపే సిగ్నల్స్ వ్యవస్థలేకపోవడం, అంతేగాక ప్రధాన రహదారిపై విద్యుత్ వ్యవస్థ అధ్వాన్నంగా తయారయింది. పాడయిపోయిన లైట్లను బాగు చేయించకపోవడం, బాగున్నా కానీ రాత్రి సమయాల్లో లైట్లు వెలగకపోవడం కారణంగా చిమ్మచీకట్లోనే వాహనాల రాకపోకల నడుమ ప్రజలు రహదారిపై రాకపోకలు జరుపుతూ ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇటువంటి పరిస్తితుల్లో ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. రహదారిపై ప్రమాదాల నివారణకు నేషల్ హైవే అధారిటీ, పోలీసులు, ఆర్టీసి, ఆర్టీఒ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం,ఇతర ప్రజాసంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నా వారి రోదన అరణ్యరోదనగానే తయారయిందని చెప్పక తప్పదు. ఇప్పటికయినా ప్రమాదాలు నివారణకు ఆయా శాఖల అధికారులు సంయుక్తంగా పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే అనేక ప్రమాదకర సంఘటనలు చవిచూడాల్సి వస్తోందని ప్రజలు భీతిల్లిపోతున్నారు.


చెత్తను శుభ్రం చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, అధికారులు

## చెత్త రహిత విజయవాడను నిర్మిద్దాం

### మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్‌డి చంద్రుడు

**ప్రజాశక్తి-విజయవాడ:** ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 (ఐఎస్ఎల్ 2.0) కార్యక్రమంలో భాగంగా ఆదివారం విజయవాడ నగరంలో పలు కార్యక్రమాలు జరిగాయి. స్థానిక రాణిగారితోట 18వ డివిజన్ వారధి సమీప రివర్ ఫ్రంట్ కృష్ణానది ప్రాంగణంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, స్వచ్ఛత లీగ్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ సమరం స్వయంగా చీపుర్లు పట్టి వ్యర్థాలను తొలగించి స్వచ్ఛతను ప్రకటించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే 53, 54 డివిజన్ల పరిధిలోని గాంధీ హిల్, పంజాసెంటర్ వద్ద నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు, 600 మంది విద్యార్థులు సైకిల్ థాన్- వాక్ థాన్ నిర్వహించారు. 7వ డివిజన్ పివిపి మాల్ దగ్గర రీయూజ్డ్ మెటీరియల్ అండ్ ప్లాష్ మాబ్‌తో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ నగర పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. చెత్త రహిత విజయవాడను తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు మాట్లాడుతూ నగర పారిశుధ్యం, పచ్చదనం, పరిశుభ్రత వంటి బృహత్తర కార్యక్రమలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పతులను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్ అబ్దుల్ అకిమ్ అర్షద్, కె.వి సత్యవతి, ప్రభాకరరావు, పి.రత్నావళి, శిరన్ రాయ్, రవిచంద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఇంతియాజ్

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత అని ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణ లో భాగస్వామ్యులు కావాలని సెర్ప్‌సిఇఒ ఏయండి ఇంతియాజ్ జిల్లా జాయింట్ కలెక్టరు పి.సంపత్ కుమార్ కోరారు.వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని పర్యావరణ మానవ సమాజ భద్రతా బాధ్యత ఫౌండేషన్ మరియు ఏపీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి సీఈవో ఎఎండి ఇంతియాజ్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి . సంపత్ కుమార్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏ ఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వలన అనేక దుష్పరిమాణాలను ఎదుర్కొంటున్నామన్నారు. ఇందుకు కారణం పర్యావరణంలో సమతుల్యం దెబ్బతినడమే అన్నారు. పర్యావరణ సమతౌల్యం కాపాడి భావితరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించడానికి సమిష్టిగా కషి చేయాల్సిన అసరముందని అన్నారు. భద్రత భాధ్యత పౌండే షన్ ముందుకు వచ్చి 2000 కు పైగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయడం అభినందనేయమన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదకరమైన రంగులు, రసాయనాలతో తయారు చేసే వినాయక విగ్రగహాలతో కాకుండా సహజ సిద్ధమైన మట్టి వినాయకుడ్ని పూజించాలన్నారు. ఎన్జివో జిల్లా అధ్యక్షులు జె. విద్యాసాగర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గురించి భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరం వుందన్నారు .ఈ కార్య క్రమం లో ఏపీ ఏపొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ పి. శ్రీనివాసరావు, భాద్యత - భద్రతా ఫౌండేషన్ నిర్వహకులు సింగనూరి శ్రీనివాస్ ఏపీ ఎన్జీవో జిల్లా యారో మేటిక్ సిఇఒ అశోక్‌కుమార్ ఉపాధ్యక్షుడు ఏం రాజుబాబు లైన్స్ జిల్లా గవర్నర్ మిరియాల వెంకటేశ్వర రావు చైల్డ్ లైన్ జిల్లా కో - ఆర్డినేటర్ ఆరవ రమేష్ పాల్గొన్నారు.

## మొదటిపేజీ తరువాయి

### బందరులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ప్రారంభం

అభినందనీయమని అన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు, ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ షేక్ మహమ్మద్ ఫజులుల్లా, పదో అదనపు జిల్లా జడ్జి ఎ.నరసింహమూర్తి, ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎస్.చిన్నబాబు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### కొల్లగొట్టు... అడిగితే ఒట్టు..!

ప్రమాదాలకు గురవుతున్నాయి. మైనింగ్ నిబంధనలు తుంగలో తొక్కి భారీ గోతులు పెట్టి రబ్బీసును తవ్వుకుని లక్షల్లో సంపాదిస్తున్నారు. గుత్తేదార్లు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపాల్సిన రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోలేదనే వాదనుంది . గొల్లనపల్లిలో కొండలు కొల్లగొడుతున్నారని, దీనిపై జిల్లా మంత్రులకు ఫిర్యాదు చేశామని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని చెప్పారు. మందకండెం భూములపైనా కన్ను వేశారు. మండలంలోని గొల్లనపల్లి , చిక్కవరం , మెట్లపల్లి కొండలకు మధ్యలో మందకండెం భూములు 500 ఎకరాలున్నాయి. మెట్లపల్లి వైపు కొండగట్టు మరో 300 ఎకరాలుంది. ఈ భూములు లీజుకు తీసుకున్న గుత్తేదారు తవ్వడానికి ప్రయత్నిస్తే గ్రామస్తులు గొడవ చేయ డంతో ఆగిపోయారు. ప్రకృతిని ధ్వంసం చేయొద్దని స్థానిక రైతులు పట్టుబట్టడంతో గుత్తేదారు సదరు భూముల్ని విజయవాడలోని కార్పొరేట్ వ్యక్తులకు విక్రయించినట్లుగా చెబుతున్నారు . కొండల్ని తవ్వేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. అదే విధంగా ప్రభుత్వం పేదలకు కేటాయించిన స్థలాలను ధ్వంసం చేసి అందులో నుంచి రోడ్డు వేసి క్వారీ తవ్వకాలకు మెగా కన్‌స్ట్రక్షన్ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. ఎవరికి వారు తమ ఇష్టం వచ్చినట్లుగా క్వారీలు తవ్వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వంలోని ఓ ప్రముఖ వ్యక్తి రంగంలోకి దిగుతున్నారని తెలుస్తోంది. మైనింగ్ క్వారీ తవ్వకాల్లో వాటాలు తీసుకుంటే కోట్లు జేబులోకి వస్తాయని భావిస్తున్నారట. ఇసుక తర్వాత అధిక ఆదాయం వచ్చేది క్వారీల్లోనే. గన్నవరం పరిసర గ్రామాల్లో ఉన్న క్వారీలను కొల్లగొట్టేందుకు చాపకింద నీరులా ఏర్పాట్లు చేసుకుంటున్నారని చెబుతున్నారు. మైనింగ్ అధికారులు కూడా ఒకే చెప్పడంతో క్వారీ తవ్వకాలు చేపడతునట్లు తెలుస్తోంది. మైనింగ్ విజిలెన్స్ అధికారులు గొల్లనపల్లి, సూరంపల్లి ప్రాంతాల్లో కొండల తవ్వకాలను పరిశీలించి వెళ్లినట్లు తెలిసింది. ఈ అక్రమ తవ్వకాలపై ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

### కలవరపెడుతున్న కుష్టు వ్యాధి

గుర్తించారు. మరో 48 మంది వ్యాధి తొలి దశ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. దీనిని పాసీబాసిల్లరీ(పిబి) స్టేజ్ అంటారు. ఇది వ్యాధి ప్రారంభ దశ. ఇదిలా ఉంటే చిన్నారులు కూడా ఈ మహమ్మారి బారిన పడ్డారు. 5 ఏళ్ల నుంచి 15 సంవత్సరాల్లోపు ఉన్న 12 మంది బాలబాలికలకు ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులకు వ్యాధి సోకకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**చిన్నచూపు చూస్తారని**

చాలా మంది పరీక్షలు చేయించుకునేందుకు ముందుకు రావడం లేదు. ఒక వేళ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే సమాజంలో చిన్న చూపు చూస్తారని జంకుతున్నారు. పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తే కుష్టు రోగుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరో వైపు శరీరంపై ఏ రకమైనా మచ్చలున్నా తక్షణమే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో ఉన్న వారికి ఆరు మాసాలు, తీవ్రంగా ఉన్న వారికి 12 మాసాల పాటు చికిత్స అందిస్తున్నట్లు చెబుతున్నారు.

### స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు సాధనే లక్ష్యం

చేయడంలో భాగంగా మూడు కెనాల్స్‌కు సంబందించిన కెనాల్స్ బండ్స్ పొడవున వివిధ రకాల మొక్కలను నాటడం, అర్బన్‌ఫారెస్ట్‌గా తయారు చేయడానికి విశేష కృషి జరుగుతుంది. దీంతోపాటు పర్యాటక ప్రదేశంగా కెనాల్స్‌లో బోటింగ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**ప్రశ్న:** శానిటేషన్ మెరుగుదలకు ఇంకా తీసుకుంటున్న చర్యలను వివరించగలరు?

బుడమేరు , ఔటర్ రింగ్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో స్వీపింగ్, క్లీనింగ్ పనులు జరుగుతున్నాయి. కండ్రిక-రామవరప్పాడు ఔట్‌పాల్ డ్రైన్ మధ్యలో ఉన్న 32 తూముల వద్ద పూడిక తీసి, దాని పొడవున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం.

**ప్రశ్న:** సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్నచర్యలు?

సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడానికి పలు కార్యక్రమాలు చేపట్టాం. ప్రధానంగా దోమల ల్వారా నిర్మూలనకు పెద్దఎత్తున చర్యలు తీసుకోవడంజరిగింది. ఏలూరు కాలువ నగర పరిధిలోని 12 కిలోమీటర్ల పొడవున దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అలాగే రైల్వే ట్రాక్‌పక్కన ఉన్న జమ్ము, ఇతర వ్యర్దాల తొలగించి, దోమల నివారణకు చర్యలు జరగుతున్నాయి. బుడమేరు క్లీనింగ్ మెరుగుదలకు తీసుకునే చర్యలతో పాటు, మధురానగర్ తదితర ప్రాంతాల్లో దోమల నివారణకు విస్తృతమైన చర్యలు తీసుకున్నాం. దోమల నివారణకు ఇటీవల సైకిల్‌పై కార్మికులు విస్తృతమైన ప్రచారం, వాటి నివారణకు చర్యలు జరిగాయి.

# కొనసాగిన టిడిపి రిలే దీక్షలు

**ప్రజాశక్తి-గుడివాడ** : ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో 5వ రోజు రిలే నిరహరదీక్షలో తెలుగు మహిళా నాయకులు రిలే నిరహర దీక్షలు నిర్వహించారు. దీక్షలు చేస్తున్న మహిళాలకు పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, యర్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, మదాల సునీత, కొల్లి రమ్య, తూము పద్మజా, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకర్ల సురేష్, షయ్యద్ జబీన్, మానేపల్లి ఝాన్సీకుమారి, ఊబా గ్రేసమ్మ, వేమూరి సుజాత, యలమంచిలి సుష్మ, మరీదు నాగలక్ష్మి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : జగన్ దుర్మార్గ పాలన రాష్ట్రం నుంచి సాగానంపేందుకే పవన్ కళ్యాణ్ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. చంద్రబాబు కోసం అవనిగడ్డలో బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షల శిబిరంలో ఆదివారం జనసైనికులు తెలుగుదేశం నాయకులు నిరాహార దీక్ష చేశారు. ముందుగా అవనిగడ్డ సెంటర్ నుండి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వర, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, సిద్ధినేని కుమార్, రాజా టిడిపి అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు పాల్గొన్నారు

**చంద్రబాబుకు పోస్ట్ కార్డులు** : స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా విడుదల కావాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్ నేతత్వంలో రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడుకు పోస్ట్ కార్డులను పంపారు. ఈ క్లిష్ట సమయంలో మీతో మేమందరం ఉన్నామని తెలియజేస్తూ రాష్ట్రంలో సైకో పాలనకు చరమగీతం పాడేందుకు జరిగే పోరులో మేమంతా భాగస్వాముల అవుతామని తెలియజేస్తూ లేక పోస్టు డబ్బాలో వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు రావి రత్నగిరి, మార్ల శివకుమార్, ఘంటసాల రాజమోహన్రావు, కంచర్ల ఆనంద్, తండు గంగాధర్, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : కాటూరులో సజ్జా సత్య నారాయణ చేపట్టిన ఐదవ రోజు రిలేదీక్షను ఆదివారం కాటూరు ఎంపీటీసీ సజ్జా అనూష ప్రారం భించి దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనను ప్రజలు తిప్పికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.



అవనిగడ్డలో...



గుడివాడలో...



తేజరమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

### చంద్రబాబు అరెస్ట్‌తో కార్యకర్త మృతి

**ఉంగుటూరు** : నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన దగ్గర నుండి మనస్థాపం చెందిన తేలప్రోలులోని జోసెఫ్ నగర్‌కు చెందిన కారే తేజరమ్మ(63) గుండె పోటుతో మృతిచెందారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పార్టీ కి ఎనలేని సేవ చేసారు.మృతదేహాన్ని ఉంగుటూరు మండల తెదేపా అధ్యక్షులు ఆరుమళ్ల వెంకట కష్ణారెడ్డి సందర్శించి నివాళిఅర్పించారు. గ్రామ పార్టీ నాయకులు దొడ్ల కుమార్, సుధాకర్, బాల, చౌదరి, సుమన్ పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## మట్టి ప్రతిమల పంపిణీ

**ప్రజాశక్తి-గుడివాడ** : ప్లాస్టాప్యారిస్ వినాయక విగ్రహాల వల్ల నీరు కలుషితమై ప్రజలు అనార్యోగల బారిన పడాతారని అందుకే జనసేన అధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు అందజేసినట్లు జనసేన నాయకుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. ఆదివారం స్థానిక బసుస్టాండ్ సమీపంలో జనసేన అధ్వర్యంలో ముస్లీం, క్రిస్టియన్, హిందూ మతాలకు చెందిన నాయకులతో మట్టి వినాయక ప్రతిమలు అందజేశారు. ఈసందర్భంగా ఆర్‌కె ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, కిరణ్, మట్ట జగదీష్, శివ, చరణ్, తేజ్‌చరణ్ ,అరుణ, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-బంటుమిల్లి** : వినాయక చవితి పురస్కరించుకుని శివశక్తి సంస్థ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాలు బంటుమిల్లి రామాలయం వద్ద, పాశ్చపురం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఉచితంగా పంపిణీ చేశారు. శివశక్తి బంటుమిల్లి మండల సభ్యులు జల్లూరి కిరణ్, గుప్త ఈడే వీరబాబు, మాటూరి వెంకటరత్నం పాల్గొన్నారు.

## ప్రభాకర్‌కు వావిలాల పురస్కారం

**ప్రజాశక్తి-గుడివాడ** : తెలుగు భాషాభివద్ధికి నిర్విరామ సేవలందించిన రాజకీయ సేవా తత్పరుడు, నిస్వార్ధ భాషా సేవకుడు, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు వావిలాల గోపాలకష్ణయ్య తెలుగు జాతికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకష్ణ అన్నారు. ఆదివారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో తెలుగుభాషా వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్ర గాంధీ వావిలాల జయంతి ఉత్సవాలకు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రముఖ రచయిత డా.ఎమ్.ప్రభాకర్‌కు వావిలాల గోపాలకష్ణయ్య స్మారక పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుభాషా వికాస సమితి సమన్వయ కర్త డి.ఆర్.బి ప్రసాద్, గుమ్మా సాంబశివరావు, గోళ్ళ నారాయణరావు, రూప్‌చంద్ జైన్, కూరళ్ళ భవ, పొట్లూరి వీరశేషగిరిరావు, వై.ఆర్.చౌదరి, మోకా మాధవరావు, గాదె మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## చవివి మండపాలకు అనుమతి తప్పనిసరి : సిఐ

**ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్** : వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకునే వినాయక పందిళ్ళు, మండపాలకు ఉత్సవ నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్లో ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ నవీన్ నరసింహమూర్తి తెలిపారు. కష్ణా జిల్లా ఎస్పీ పి.జాషువా ఉత్తర్వుల మేరకు గన్నవరం నియోజవర్గం డిఎస్పీ ఆదేశాలు సూచనలు మేరకు వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ పై మండల ప్రజలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి మైక్ యజమానితో కలిపి 12 మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందాలన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉపయోగించాలన్నారు. ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాములు, రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామా గ్రిని పేల్చడం చేయరాదన్నారు. అసాంఘీక నత్యాలు, కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంల ఎస్సై జనార్ధన్, పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతి నిధులు,విగ్రహ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** : టీడీపీ బలోపేతానికి కషి చేసిన మహోన్నత యెదురువాడ కిరణిని రాజా వాసిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వాసిరెడ్డి మనోజ్ కుమార్ కొనియాడారు.ఇటీవల మరణించిన బిళ్లనపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు యెదురువాడ కిరణ్ కుటుంబసభ్యులను ఆదివారం వాసిరెడ్డి మనోజ్ కుమార్ పరామర్శించారు.తన వంతు సహకారంగా 20వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేసి టీడీపీతో పాటు రాజా వాసిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వడ్డే చంద్రశేఖర్, మాదాల శ్రీనివాసరావు,కాకుమాను వెంకటేశ్వరరావు,నర్రా ప్రవీణ్,నాని, గోవాడ రాజేష్,కంపసాటి కొండలరావు,వెలివెల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు శివకొండలు మృతి

**ప్రజాశక్తి-గన్నవరం** : వైఎస్ఆర్సిపి గన్నవరం నాయకులు, మాజీ ఎంపీపీ కవిత భర్త పట్రా శివకొండలు(48)గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరుడుగా ఇతని రాజకీయ ప్రయాణం కొనసాగింది. దళితవాడలోని స్మశాన వాటికలో అంతిమక్రియలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, ఎంపీపీ అనగాని రవి, వైస్ ఎంపీపీలు కొమ్మరాజు సుధీర్, సాతులూరి శివ నాగరాజుకుమారి, సర్పంచి సౌజన్య, ఇతర వైసిపి నాయకులు, సిపిఎం నాయకులు, సిపిఐ నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక లయన్స్ సేవా భవనం నందు ఆదివారం ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరం నిర్వహించిన లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. 20 మందికి కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 8 మందికి ఆపరేషన్కు సిఫారసు చేయగా లైన్స్ క్లబ్ తరపున ఆపరేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చలసాని శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరంలోని ఎస్. సి బాలుర సాంఘిక సంక్షేమ వసతి గహం నందు గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైరల్ ఇన్ఫెక్షన్ ఫీవర్స్ ను నివారించుటకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హాస్టల్ లోవున్న 70మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. శ్రీసాయి రక్త పరీక్ష కేంద్రం , శ్రీ మూర్తి సౌజన్యం వహించారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ అధ్యక్షులు డా. చి ప్పా డ చంద్ర శేఖర రావు, కార్యదర్శి దేవరపల్లి విక్టర్ బాబు, వసతి గహం అధికారి ప్రకాష్ ,ఉషా రామ ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ సురేంద్ర ప్రజ్ఞా స్కూల్ ఏ ఓ చె న్నా రావు కరాటే మాస్టర్ యు.వెంకట్రావు, జె. నాగేశ్వర రావు మరియు వసతి గహం సిబ్బంది పాల్గొన్నారు.

## వర్గీకరణ కోరుతూ దీక్షలు

**ప్రజాశక్తి-చల్లపల్లి** : ఈ నెల 18 నుండి 22వరకు జరుగనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని స్థానిక బిర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన రిలే దీక్షలు మూడవ రోజు చేరుకున్నాయి. ఆదివారం రిలే దీక్షా శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మొదట నుంచి మద్దతు పలుకుతున్న బిజెపి 2014 లో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి అది నేటికీ నిలబెట్టుకోలేకపోవడం చాలా దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఎంఆర్పీఎస్ వేదికలపైకి వచ్చి వర్గీకరణ సమర్థిస్తూ ఉంది కానీ పార్లమెంట్ లో ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా ఇంచార్జ్ కోటా దానియేలు.ఎమ్మార్పీఎస్ అవనిగడ్డ అధ్యక్షులు కొక్కిలిగడ్డ సువర్ణ రాజు ఎం ఎస్ పి కో కన్వీనర్ కొడాలి ఏలీయా, చల్లపల్లి మండల అధ్యక్షులు కొల్లురి సురేంద్ర,కొల్లూరు శ్యామ్,పైడిపాముల నవీన్‌పాల్గొన్నారు .

## ముస్తాబైన చవితి పందిళ్లు

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని అవనిగడ్డలో వాడవాడలా వినాయక చవితి పందిళ్లు ముస్తాబవుతున్నాయి. అనేక చోట్ల అభయాంజనేయ స్వామి రామాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుండగా మరికొన్నిచోట్ల కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రత్యేకంగా వినాయక చవితి పందిళ్లు ఏర్పాటు చేసి వాటిని విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. మరోవైపు మార్కెట్లో పెద్ద ఎత్తున పత్ర లు రెడీ చేసి విక్రయిస్తున్నారు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను తయారుచేసి బహిరంగ మార్కెట్లో అమ్మేందుకు సిద్ధపడగా కొన్ని సంస్థలు అయితే ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం జరిగే వినాయక చవితి ఉత్సవానికి పందిళ్లు ముస్తాబయ్యాయి. కాగా గతంలో వినాయకుడి విగ్రహాలను వేరే ప్రాంతం నుంచి తెచ్చుకునేవారు కానీ ఈసారి మాత్రం విగ్రహ తయారు దారులు విగ్రహాలను అవనిగడ్డకు తరలించి విక్రయించడం విశేషం. అయితే విగ్రహాలు పెట్టేందుకు పోలీస్ వారి అనుమతి మాత్రం తప్పనిసరి అని పోలీసు వారు తెలపడంతో ముందు పోలీసు వారి అనుమతి తీసుకొని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# పిచ్చిరెడ్డి మృతి తీరని లోటు : టిడిపి

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు భీమవరపు పిచ్చిరెడ్డి మృతి పార్టీకి, పెదఓగిరాల గ్రామానికి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాథ రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో పిచ్చిరెడ్డి మతి చెందగా గండిగుంట పంచాయతీ వెం కటాపురం అక్కినేని కన్వెన్షన్లో రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జగన్నాథరావుతో పాటు పలువురు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పిచ్చిరెడ్డి చేసిన సేవలు కొనియాడారు. కష్టకాలంలో సైతం తన వారందరిని ఎదిరించి పార్టీ కొరకు విశేష కషి చేసిన ఆయన పెద్దదిక్కుగా నిలిచారని గుర్తుచేశారు. పెదఓగిరాల గ్రామాభివద్ధిలో పిచ్చిరెడ్డి పాత్ర మరువలేని దన్నారు. పిచ్చిరెడ్డితో తమకున్న సన్నిహిత్యాన్ని పలువురు వ్యక్తంచేశారు. పెదఓగిరాల సర్పంచ్, అల్ డైరెక్టర్, ఉయ్యూరు ఎంపీపీ, సీడీసీ చైర్మన్ గా పిచ్చిరెడ్డి సేవలు ఆయా పదవులకే వన్నె తెచ్చారని కీర్తించారు. మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, పార్టీ నాయకులు రామకష్ణప్రసాద్, జంపాన పూర్ణచంద్రరావు, పోతురెడ్డి, కాగిత కొండ, ప్రభాకర్, అంజిరెడ్డి, వైసీపీ నాయకుడు రాజులపాటి రామచంద్రరావు, దాసు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పిచ్చిరెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేశారు. టీడీపీ పెనమలూరు నియెజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్ పిచ్చిరెడ్డి చిత్రపటంవద్ద నివాళులర్పించారు. సంస్మరణ సభ ప్రారంభానికి ముందు ఆయన పిచ్చిరెడ్డి కుటుంబ సభ్యులను కలసి సానుభూతి తెలిపారు.



మాట్లాడుతున్న కొనకళ్ల జగన్నాధరావు

# ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తేవాలి

### - విధాత హాస్పిటల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :** ఆధునిక వైద్య చికిత్సలను అన్ని వర్గాల వారికి అందుబాటులో తేవాలని, కార్పొరేట్ ఆసుపత్రుల నిర్వాహకులు సేవా దక్పథంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. మొగల్రాజపురం చంద్ర రాజేశ్వరరావు వీధిలోని విధాత హాస్పిటల్‌ను ఆదివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. హాస్పిటల్‌లో అంబాటులో ఉన్న వైద్య విభాగాలు, సాంకేతిక వసతులను పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కార్పొరేట్ ఆసుపత్రులు భాగస్వాములవ్వాలని, పేదలకు సైతం అత్యున్నత శ్రేణి వైద్య చికిత్సలు అందుబాటులో ఉండేలా కషి చేయాలని గవర్నర్ సూచించారు. అనంతరం, విధాత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రఖ్యాత సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, సేవా దక్పథంతో విశిష్ట వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో విధాత హాస్పిటల్ రూపుదిద్దుకుందని అన్నారు. విశేష అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ప్రపంచ శ్రేణి సాంకేతిక వసతులతో ప్రజలకు ప్రాణదాతగా విధాత నిలుస్తుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను అందరికీ అందరికీ అందుబాటులో ఉంచేలా కషి చేస్తామని అన్నారు. లాభాపేక్ష లేకుండా, పూర్తి మానవతా దక్పథంతో, అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తామని తెలియజేశారు. తమ హాస్పిటల్‌లో గ్యాస్ట్రో, లివర్, ప్యాంక్రియాస్ అడ్వాన్స్డ్ లాపరోస్కోపిక్, బేరియాట్రిక్ సర్జరీలు, జనరల్ మెడిసిన్, అన్ని రకముల జ్వరాలు, షుగర్, బీపీ, పాముకాటు, పాయిజనింగ్ కేసులు, ఆస్తమా, టీబీ, ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, అత్యాధునిక గైనకాలజి ఆపరేషన్లు, లాపరోస్కోపిక్, ట్యూబల్ రీకనలైజేషన్, యాక్సిడెంట్, ట్రామా, ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు, మూత్రపిండాల వ్యాధులకు ఆపరేషన్లు, కిడ్నీ స్టోన్స్, సర్జరీలు, అన్ని రకముల యూరాలజి వైద్య సేవలు, న్యూరో, న్యూరో సర్జరీ వైద్య సేవలు, ఎమర్జన్సీ సేవల కోసం ఎనస్తీషియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్ల పర్యవేక్షణలో 24 గంటల ఐసీయు, ఎండోస్కోపి, కొలనోస్కోపి, బ్రాంకోస్కోపి, ఈఆర్సీపీ స్లీప్ స్టడీ, పల్మనరి ఫంక్షన్ టెస్టులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని విశ్వసిస్తూ, అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేస్తామని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, డాక్టర్ కొడాలి వెంకట ఉమాకాంత్, డాక్టర్ కె. యుగంధర్, డాక్టర్ ఎల్. పద్మజ, డాక్టర్ బిఎస్వీవీ రత్నగిరి, డాక్టర్ ఎం. రవిచంద్ర పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న బృందం

## దుర్గగుడి పరిసరాల పరిశీలన

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ప్రధాన రహదారిపై ఇటీవల కొండ చరియలు పడిన ప్రదేశాన్ని సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ, విజయవాడ యొక్క సివిల్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్లు పాండురంగారావు, రమేష్ కుమార్ ఆదివారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లతో కలిసి ఇటీవల కొండ చరియలు పడిన ప్రదేశములను పరిశీలించి, రక్షణా చర్యలు తీసుకొనుటకు గానూ అవసరమైన చర్యలు చేపట్టేందుకు గానూ రిటైనింగ్ వాల్, తదితర పనులకు సంబంధించి సూచనలిచ్చారు. సదరు పనులకు అవసరమగు డిజైన్‌లు తయారు చేసి పంపుతామని, సదరు పనులను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామి వారి నూతన ఆలయ నిర్మాణ పనులను, స్ట్రక్చర్, తదితరాలు పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహనాధికారి వారితో పాటు ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాశక్తి - నందిగామ :** విజయవాడ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ యాదవ భావి ఎదురుగా ఉన్న రమేష్ హాస్పిటల్స్ పాలీ క్లినిక్స్ నందు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో రమేష్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి అవినాష్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బి రాజేష్, ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కె గోపాల్ దత్త పాల్గొన్నారు. ఈ శిబిరంలో 200 మంది పేషెంట్లకు ఉచితంగా వైద్యసేవలు నిర్వహించి, వారికి వైద్య సలహాలు, సూచనలు చేసారు. పేషెంట్స్ అందరికి ఉచితంగా ఈ సి హెచ్‌ఒ, ఇసిజి, షుగర్, బిపి టెస్ట్ లను నిర్వహించారు. రమేష్ హాస్పిటల్ వైద్య సిబ్బంది బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఆవుల సీతారామరెడ్డి, మాణిక్యం, జనార్ధన్, కిషోర్, విజయ్, దీపక్, బుర్రి వెంకట్ తదితర సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** జనసేన తమ పార్టీతో పొత్తులోనే ఉందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా విజయవాడ వన్‌టౌన్ కొత్తపేటలో గల కోమల విలాస్ సెంటర్‌లో ఆదివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ పొత్తులపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను మేం తప్పుగా చూడట్లేదదని తెలిపారు. బీజేపీ అధిష్ఠానానికి అన్నీ వివరిస్తానని పవన్ చెప్పారని, కేంద్ర పెద్దలతో చర్చించాక మా అభిప్రాయాలు చెబుతామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబును జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజ మండ్రి సెంటర్ జైల్లో కలిసిన తర్వాత మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి స్పందించారు.

# తెలుగు సాహిత్యానికి వన్నెతెచ్చిన బోయి భీమన్న

### బరంపార్కులో జరిగిన జయంతి వేడుకల్లో మంత్రి రోజా



శంకరరావును సత్కరించి నగదు పురస్కారాన్ని అందజేస్తున్న మంత్రి రోజా తదితరులు

**ప్రజాశక్తి - భవానీపురం :** తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన మహానీయుడు డాక్టర్ బోయి భీమన్న అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, యువజన అభివద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మహాకవి పద్మభూషణ్ బోయి భీమన్న 112వ జయంతి ఉత్సవాలు ఎపి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భవానీపురం బరంపార్కులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, యువజన అభివద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా, పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు, తొలుతగా బోయి భీమన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ ఓ సామాన్య కుటుంబంలో పుట్టిన బోయి భీమన్న తన రచనలు, కావ్యాల ద్వారా పద్మభూషణ్ స్థాయికి గుర్తింపు పొందారంటేనే ఆయన ఎంత గొప్ప కవో, రచయితో మనం అర్థం చేసుకోవచ్చన్నారు. తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన మహానీయుడు డాక్టర్ బోయి భీమన్న. ఒకటి కాదు.. రెండు కాదు దాదాపు 70 ఏళ్ల పాటు ఆయన నాటకాలు, కావ్యాలు, రచనలు చేయడం నిజంగా హ్యాట్సాఫ్ అని కొనియాడారు. 1975లోనే ఆయన రాసిన గుడిసెలు కాలిపోతున్నాయి అనే కవితా సంపుటానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కిందన్నారు. ఆయన స్ఫూర్తితో రాబోయే తరాల్లో ఇంకా కొత్త రచయితలు ముందుకు రావాలని, అవార్డులు పొందాలన్నారు. సమాజాన్ని చైతన్య పరచాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ బోయి భీమన్న జయంతిని పురస్కరించుకొని భీమన్న స్మారక పురస్కారాన్ని 2022 సంవత్సరానికి గాను ప్రముఖ రచయిత అయిన డా. కత్తిమండ ప్రతాప్ కుమార్ 2023 సంవత్సరానికి గాను తెలుగు శాఖాధిపతి, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై, ఆచార్య డా.విస్తరి శంకరరావును సత్కరించుకొని, వారిరువురికి రెండు లక్షల నగదు పురస్కారాన్ని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజనాభ్యుదయ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కే. రోజా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయి భీమన్న సతీమణి బోయి హైమావతిని మంత్రి రోజా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ శాసన సభ్యులు మల్లాది విష్ణు , రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ వంగపండు ఉషా, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ శ్రీ లక్ష్మీ, తెలుగు భాష సంఘం అధ్యక్షులు విజయ బాబు, డైరెక్టర్ మస్తానమ్మ, రాష్ట్ర సంస్కృతిక శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి మల్లికార్జున ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కృష్ణాజిల్లా ర్యాంకింగ్ చెస్ పోటీలు



చెస్‌లో ర్యాంకింగ్ సాధించిన విద్యార్థులు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో ఆదివారం ఉదయం జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ రమ్యచ ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ అకాడమి అధ్యక్షులు జె. సౌజన్య పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ చెస్ అసోసియేషన్ మేనేజర్ సుమన్, ఆనంద్, కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ మేనేజర్ రామకృష్ణ, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ యన్.యం. ఫణికుమార్‌లు పాల్గొని విజేతలను అభినందించారు. ఈటోర్నమెంట్‌లో ఎంపికైన విద్యార్థులు ఈనెల 24వ తేదీన శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో కృష్ణా జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన వారి వివరాలను తెలియచేశారు.

**విజేతల వివరాలు.. :** అండర్ -6 బాలుర విభాగంలో దూండి కృష్ణ మోహన్, బాలికల విభాగంలో డివిషా చౌదరి ప్రథమ స్థానం సాధించారు. అలాగే అండర్ -8లో బాలికల విభాగంలో వెనోరి సామ్, బాలుర విభాగంలో మోక్షిత్ రామ్ ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. అలాగే అండర్ -10 బాలికల విభాగంలో గుణశ్రీ, బాలుర విభాగంలో జాయ్ ప్రజిత్‌లు మొదటి స్థానం సాధించగా, అండర్ -12 లో బాలికల విభాగంలో జాయ్ ప్రహర్ష, బాలుర విభాగంలో హర్షిత్ సాయి ప్రథమ స్థానం సాధించారు. అండర్ -14లో బాలికల విభాగంలో లిఖిత ఎం., బాలుర విభాగంలో జితేష్ నాగ్ మునగాల ప్రతమ స్థానం సాధించారు. అండర్ -16లో బాలుర విభాగంలో కె.సందీప్ ప్రథమ స్థానం సాధించారు.




ప్రతిభ కనబర్చిన హిమాన్స్

## చిన్నారి హిమాన్స్ ప్రతిభ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన చిన్నారి ప్రతిభకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కింది. జగ్గయ్యపేట పట్టణంలోని చేగు విద్యాలయంలో నర్సరీ చదువుతున్న హిమాన్స్ ఆన్లైన్ ద్వారా నిర్వహించిన రైమ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచారు. రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లు, 50 పద్యాలు, వివిధ రకాల పండ్లు, వాహనాలు, కూరగాయల పేర్లు, జంతువుల పేర్లు, రంగుల పేర్లు అతి తక్కువ సమయంలో చెప్పి పోటీల్లో నెగ్గాడు. గతంలో కూడా అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డ్ పోటీల్లో విజయం సాధించాడు. షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన బండి ఉదయ్, ప్రియాంక దంపతుల కుమారుడు హిమాన్స్ కు అరుదైన రికార్డ్ దక్కడంతో తల్లిదండ్రులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు, ఉపాధ్యాయులు హిమాన్స్‌ను అభినందించారు.

## నీతిపుస్తకాల పఠనం

**విజయవాడ :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణపురంలో చదవటం మాకు ఇష్టం ప్రోగ్రామ్‌లో భాగంగా చిన్నారులచే, నీతి కథలు పుస్తకాలు చదివించడమైనది. తదుపరి గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ చిన్నారుల నుద్దేశించి మాట్లాడుతూ, కథలు చదవటం - చెప్పడం వలన ప్రయోజనాలు గురించి వివరించారు. ప్రతి ఒక్క విషయాన్ని కథలు రూపంలో చదివితే అందమైన భవిష్యత్ ఉంటుందని, అదే విధంగా పిల్లల అందమైన భవిష్యత్ చూసి పేరెంట్స్ ఆనందం పడతారని తెలియజేశారు. అనంతరం "నీకు నచ్చిన నీతి కథలు చెప్పడం" పోటీ నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



హాజరైన విద్యార్థులు